AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక

సంపుటి : 03  సంచిక : 157  చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజిలు : 08,  బుధవారం 16-07-2025  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




మల్లు భట్టివిక్రమార్కకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు



భూమికి శుభాంశు శుక్లా.. స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ

## ‘అప్పుడు ఊగిపోయిన పవన్.. ఇప్పుడు ఏం చేస్తున్నారు?’




- ఏపీలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనపై మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నేత మార్గాని భరత్ ప్రశ్నల వర్షం కురిపించారు.
- కృష్ణా జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికను పరామర్శించిన మార్గాని భరత్..

## చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

**చిన్నారికి నామకరణం చేసిన వైఎస్ జగన్**

**శుభాంశు శుక్లాకు వైఎస్ జగన్ అభినందనలు**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కరేడు గ్రామ రైతులు కలిశారు. చంద్రబాబు ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తోందంటూ ఫిర్యాదు చేశారు.

పచ్చని పంట పొలాలను లాక్కుంటే తమ పరిస్థితి ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు.

అవసరమైతే గ్రామానికి కూడా వస్తానని జగన్ చెప్పారు

కరేడులో భూసేకరణ వెనుక పెద్ద కుట్రలు ఉన్నాయన్నారు.

ఆల్రెడీ ఇండోసోల్‌కు భూములు తీసుకుని మళ్ళీ భూసేకరణ ఎందుకు? అంటూ ఆయన ప్రశ్నించారు.



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కరేడు గ్రామ రైతులు కలిశారు. చంద్రబాబు ప్రభుత్వం బలవంతంగా **మిగతా 2లో**

## విశాఖ రుషికొండ బీచ్ సుందరీకరణ పై మంత్రి దుర్గేష్ స్పెషల్ ఫోకస్



రాష్ట్రంలో ప్రతిష్టాత్మక బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ పై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు. కలకాలం బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. **మిగతా 2లో**

## 50 రోజుల్లో యుద్ధం ఆపకపోతే..వందశాతం సుంకాలు

ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో రష్యాకు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.



ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో రష్యాకు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. 50 రోజుల్లో ఈ యుద్ధం ఆపేయాలని, లేదంటే రష్యాపై తీవ్రంగా సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. **మిగతా 2లో**

## ఉక్రెయిన్ కొత్త ప్రధానిగా యూలియా స్విరిడెంకో.. ప్రతిపాదించిన జెలెన్‌స్కీ

రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం 2022 నుంచి కొనసాగుతున్న విషయం తెలిసిందే.



రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం 2022 నుంచి కొనసాగుతున్న విషయం తెలిసిందే. సుదీర్ఘ యుద్ధం కారణంగా **మిగతా 2లో**

## నిమిష మరణశిక్ష వాయిదా

యెమెన్‌లో కేరళ నర్సు నిమిషా ప్రియాకు భారీ ఊరట లభించింది.



యెమెన్‌లో కేరళ నర్సు నిమిషా ప్రియాకు భారీ ఊరట లభించింది. **మిగతా 2లో**

## నిర్బంధాల మధ్య పండుగలు నిర్వహించవద్దు



- ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద సమస్యలను తలసాని దృష్టికి తీసుకొచ్చిన భక్తులు
- నిర్బంధాల మధ్య పండుగలు నిర్వహిస్తే భక్తులు ఇబ్బంది పడతారన్న తలసాని
- తాము బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహించామని వ్యాఖ్య
- బీసీలను రాజకీయంగా విడదీసే కుట్ర జరుగుతోంది..

నిర్బంధాల మధ్య పండుగలను జరపడం సరికాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి **మిగతా 2లో**

## ఆ సీరియల్ వస్తుందంటే అందరం టీవీ ముందు ఉండేది

తుంగతుర్తికి నేనున్నాను.. రేషన్ కార్డుల పంపిణీలో సీఎం రేవంత్ రెడ్డి

‘రామాయణం’ సీరియల్‌లా ‘శ్రీమద్భాగవతం- పార్ట్1’ విజయం సాధించాలని ఆకాంక్షించిన సీఎం

రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన శ్రీమద్ భాగవతం పార్ట్-1 చిత్ర ప్రారంభోత్సంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్ భాగవతం చిత్రీకరణ జరగడం రాష్ట్రానికే గర్వకారణం అన్నారు

రామోజీ ఫిల్మ్ సిటీ..దేశంలోనే యూనిక్ స్టూడియో అని చెప్పారు.

రామాయణం, మహా భారతం, భాగవతం మన జీవితాల్లో భాగం అయిపోయాయని అన్నారు.

ఇలాంటి గొప్ప కథను మరోసారి ప్రజలను అందించాలనే నిర్ణయం తీసుకున్న నిర్మాతలను అభినందించారు.

**శ్రీమద్ భాగవతం షూటింగ్ ప్రారంభోత్సవం**

**రామోజీ ఫిల్మ్‌సిటీ.. తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా**

**రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగం**

**రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో**

రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన శ్రీమద్ భాగవతం పార్ట్?-1 చిత్ర ప్రారంభోత్సంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామోజీ ఫిల్మ్ సిటీలో **మిగతా 2లో**




## మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ బోనాలు



- మన సాంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ బోనాలు జరుపుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.
- తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా నిరంతరాయంగా గోల్కొండ, సుల్తాన్ సాయి గౌలిపుర దేవాలయాలలోనే కాక, పాత నగరంలోని వివిధ జిల్లాలలో బోనాల పండుగను పురస్కరించుకొని పోతరాజుగా వేషం ధరిస్తున్న శ్రీ సోమ విజయ్ ముదిరాజ్ ను శాలువా, పూలమాల, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.

మన సాంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ బోనాలు జరుపుకుంటున్నామని **మిగతా 2లో**

## నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

**ఈ రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు పేర్ని నాని: మంత్రి కొల్లు రవీంద్ర**

పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

తానే ఇసుక అక్రమాలకు పాల్పడలేదని స్పష్టీకరణ

మంత్రిగా ఉన్నప్పుడు పేర్ని నాని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ

నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?: మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం: వైకాపా నేత పేర్ని నాని బందరుకే కాదు.. ఈ రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. గత కొన్ని రోజులుగా పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలపై మచిలీపట్నంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మండిపడ్డారు.‘‘ప్రజలు చల్లగా ఉంటే జగన్‌కు కడుపు మంట. **మిగతా 2లో**

## కోర్టు డైరెక్షన్ లోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు



- కోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ప్రాసెస్ కొనసాగిస్తుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు.
- స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడం వలన గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిపోయిందన్నారు.

కోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు **మిగతా 2లో**

## వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం

**చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం**

మా ఓపికను మీరు చేతగానితనంగా తీసుకోవద్దని కూటమి ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం.



తాడేపల్లి: మా ఓపికను మీరు చేతగానితనంగా తీసుకోవద్దని కూటమి ప్రభుత్వానికి **మిగతా 2లో**

## 50 రోజుల్లో యుద్ధం ఆపకపోతే..వందశాతం సుంకాలు

'50 రోజుల్లో ఈ యుద్ధంపై డీల్ కుదరకపోతే సెకండరీ టారిఫ్స్ విధిస్తాం. ఈ సుంకాలు పూర్తి వంద శాతం ఉంటాయి. ఇక అదే మా ముందున్న మార్గం' అని ట్రంప్ చెప్పారు. ఈ క్రమంలో ఉక్రెయిన్‌కు ఆయుధాలు కూడా సరఫరా చేస్తామని చెప్పిన ఆయన.. ఈ యుద్ధం విషయంలో పుతిన్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. ఉక్రెయిన్‌పై ఇటీవలి కాలంలో రష్యా దాడులు తీవ్రతరం చేసిన క్రమంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఇకనైనా ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి ఒప్పందాన్ని సీరియస్‌గా తీసుకోవాలని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ కూడా అన్నారు.

## ఉక్రెయిన్ కొత్త ప్రధానిగా యూలియా స్విరిడెంకో.. ప్రతిపాదించిన జెలెన్‌స్కీ

సతమతమవుతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఉక్రెయిన్ ప్రభుత్వం లో పెద్ద ఎత్తున మార్పులు చేస్తూ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మార్పుల్లో భాగంగా కొత్త ప్రధాన మంత్రి , రక్షణ మంత్రి నియామకాలకు సంబంధించిన ప్రకటనలు చేశారు. జెలెన్‌స్కీ ప్రస్తుత ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్, ఆర్థిక అభివృద్ధి మంత్రి యూలియా స్విరిడెంకో ను ఉక్రెయిన్ ప్రభుత్వానికి నాయకత్వం వహించేందుకు కొత్త ప్రధాన మంత్రిగా ప్రతిపాదించారు. వారు ఇప్పటి వరకు ఆర్థిక మంత్రిగా, అలాగే యు.ఎస్.తో మినరల్ డీల్ చర్చల్లో కీలక పాత్ర పోషించారు.ఈ నియామకం ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ ను బలోపేతం చేయడం.

## నిమిష మరణశిక్ష వాయిదా

ఆమె మరణ శిక్షను వాయిదా వేస్తున్నట్లు యెమెన్ ప్రభుత్వం ప్రకటించింది. భారత కాలమానం ప్రకారం.. యెమెన్ సనా జైలులో రేపు మధ్యాహ్నం నిమిషకు శిక్ష అమలు కావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో బాధిత కుటుంబంతో భారత్‌కు చెందిన మత పెద్దల చర్చల నేపథ్యంతో శిక్ష వాయిదా పడినట్లు సమాచారం.నిమిష శిక్ష వాయిదా పడ్డ విషయాన్ని యెమెన్‌లో "సేవ్ నిమిషా ప్రియా ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్" సభ్యుడు శ్యామూల్ జేరోమ్ భాస్కరన్ ధృవీకరించారు. అయితే.. బాధిత కుటుంబం బ్లడ్‌మనీ(పరిహారం సొమ్ము)కుగానీ, శిక్షరద్దుకుగానీ అంగకరించలేదని ఆయన తెలిపారు. చర్చల్లో ఇంకా పురోగతి రావాల్సి ఉందని అంటున్నారాయన.కేరళకు చెందిన ఇండియా గ్రాండ్ ముఫ్తీ కాంతాపురం ఏపీ అబుబాకర్ ముస్లియార్, షేఖ్ హబీబ్ ఉమ్మర్ వంటి మత గురువులు తమ ప్రతినిధులతో క్షమాభిక్ష కోసం రాయబారం జరుపుతున్నారు. తలాల్ అబ్దో మహ్దీ కుటుంబంతో మతపెద్దలు ఉత్తర యెమెన్‌లో అత్యవసర భేటీ అయినట్లు తెలుస్తోంది.

## నిర్బంధాల మధ్య పండుగలు నిర్వహించవద్దు

తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బోనాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద తాము ఎదుర్కొన్న సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్బంధాల మధ్య పండుగలు, జాతరలను నిర్వహించడం వల్ల భక్తులు ఇబ్బంది పడతారని చెప్పారు. 2014 నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా, అసౌకర్యాలకు గురికాకుండా బోనాలను సంతోషంగా జరుపుకునే విధంగా తాము అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పారు. పలారం బండి ఊరేగింపులో చాలా ఆటంకాలు జరుగుతున్నాయని... అధికార యంత్రాంగం పూర్తిగా సహకరించాలని కోరారు.రాష్ట్రంలో బీసీలను రాజకీయంగా విడదీసే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు.నగరంలోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్ చేపట్టిన బీసీ ధర్నాకు ఆయన హాజరయ్యారు.

### మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ బోనాలు

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా నిరంతరాయంగా గోల్కొండ, సుల్తాన్ సాయి గౌలిపుర దేవాలయాలలోనే కాక, పాత నగరంలోని వివిధ జిల్లాలలో బోనాల పండుగను పురస్కరించుకొని పోతరాజుగా వేషం ధరిస్తున్న శ్రీ సోమ విజయ్ ముదిరాజ్ ను శాలువా, పూలమాల, జ్ఞాపికతో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆషాధ మాసంలో అమ్మవారి బోనాల పండుగను సోదరభావంతో, ఐక్యతతో, ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ కూడా ఈ సందర్భంగా ప్రముఖ పోతరాజు సోమ విజయ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర మాజీ అధ్యక్షులు ఎన్. గౌతమ్ రావు, సీనియర్ నాయకులు ఎం.శాంరాజ్, రాజిరెడ్డి, నందకిషోర్ యాదవ్, ప్రవీణ్, సునీల్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కోఆర్డినేటర్లు జి. మణికంఠ, ఎం. మల్లికార్జున్, జి. సోమ విజయ్ పోతరాజును ఈ సందర్భంగా అభినందించారు.

### 'అప్పుడు ఊగిపోయిన పవన్.. ఇప్పుడు ఏం చేస్తున్నారు?'

కృష్ణాజిల్లా: ఏపీలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనపై మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నేత మార్గాని భరత్ ప్రశ్నల వర్షం కురిపించారు. కృష్ణా జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికను పరామర్శించిన మార్గాని భరత్.. మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అరాచకాల్ని నిలదీశారు భరత్. 'ఏపీలో గడచిన ఏడాది కాలంగా ఆటవిక రాజ్యం నడుస్తోంది. ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రథమ పౌరురాలి పై దాడి చేయడమేంటి?, ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనిచేస్తుందా?, జడ్పీ చైర్ పర్సన్ పై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేసినట్లుగానే మేం భావిస్తున్నాం. టిడిపి గూండాలు దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్ష పాత్ర వహించడమేంటి?, గతంలో పూనకం వచ్చినట్లు ఊగిపోయిన పవన్ ఇప్పుడు ఏం చేస్తున్నాడు?, టిడిపి బిసిల పార్టీ అని చెప్పుకుంటుంది. ఒక బిసి మహిళ పై దాడి జరిగితే మీరేం చేస్తున్నారు?, దాడి చేసి తిరిగి జడ్పీ చైర్ పర్సన్ భర్త పై కేసు నమోదు చేయడమేంటి?, చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నిస్తున్నాం. జడ్పీ చైర్ పర్సన్ పై దాడి చేస్తారని పోలీసులకు ముందే తెలుసు. ఇదంతా స్పాన్సర్డ్ ప్రీ ప్లాన్డ్ దాడిలా కనిపిస్తోంది. ఏడాది కాలంగా వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తల పై ఏ రకంగా దాడులు చేస్తున్నారో అంతా గమనిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతల పై దాడులు చేస్తే ప్రజలు ఎలాగూ ప్రశ్నించరని ఒక అజెండాగా టిడిపి వ్యవహరిస్తోంది. ఎల్లకాలం మీ ప్రభుత్వమే ఉంటుందని అనుకోవద్దు. రేపు మా ప్రభుత్వం వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఓ సారి ఆలోచన చేయండి. ఏడాది కాలంలోనే మీ పై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇక ఎన్నికలు జరిగితే డిపాజిట్లు కూడా వస్తాయోలేదో చూసుకోండి. ప్రభుత్వం ఇప్పటికైనా బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి. బిసి మహిళ పై జరిగిన దాడికి నిరసనగా బిసి సంఘాలన్నీ బయటికి రావాలి' అని సూచించారు

## విశాఖ రుషికొండ బీచ్ సుందరీకరణ పై మంత్రి దుర్గేష్ స్పెషల్ ఫోకస్

రాష్ట్రంలో ప్రతిష్టాత్మక బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ పై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు.కలకాలం బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఇవే గాక రాష్ట్రంలో మరిన్ని బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చేందుకు ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ బీచ్ క్లీన్‌గా ఉండేలా మంత్రి దుర్గేష్ చర్యలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో పర్యాటకులు అధికంగా వచ్చే ఆర్ కే బీచ్ లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై స్థానిక అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేస్తున్నారు.

### మల్లు భట్టివిక్రమార్కకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు లీగల్ నోటీసులు పంపించారు. రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై భట్టివిక్రమార్క చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయన తరపు న్యాయవాది విజయ్‌కాంత్ ద్వారా ఈ నోటీసులు పంపించారు.తనపై నిరాధార ఆరోపణలు చేసినందుకు మల్లు భట్టివిక్రమార్క మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ నోటీసుల్లో డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రూ. 25 కోట్లకు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. క్షమాపణ చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని కూడా పేర్కొన్నారు.

### భూమికి శుభాంశు శుక్లా.. స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ

యాక్సియం-4 మిషన్ విజయవంతం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక కాలిఫోర్నియా సమీపంలోని సముద్రంలో దిగింది. ఈ సందర్భంగా మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను స్వాగతించే భారత ప్రజల్లో తాను కూడా ఒకడినని ఆయన పేర్కొన్నారు. శుభాంశు శుక్లా తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శక స్ఫూర్తి ద్వారా కోట్లాది మందికి ప్రేరణ ఇచ్చారని ప్రశంసించారు. ఇది భారత మానవ సహిత అంతరిక్ష మిషన్ గగన్‌యాన్ దిశగా మరో ముందడుగు అని ఆయన అభివర్ణించారు.

# ఆ సీరియల్ వస్తుందంటే అందరం టీవీ ముందు ఉండేది

టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు తెలంగాణ కేంద్ర బిందువుగా ఉండాలన్న లక్ష్యంతో సినిమా రంగానికి సంబంధించి ప్రత్యేకమైన చాప్టర్‌తో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'రామాయణం' సీరియల్‌ను నిర్మించిన సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తెరకెక్కించనున్న "శ్రీమద్ భాగవతం" పార్ట్ -1 సినిమా ముహూర్త సన్నివేశాన్ని ముఖ్యమంత్రి క్లాప్ కొట్టి ప్రారంభించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్‌తో పాటు సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు ఆకాశ్ మోతీ సాగర్, అమృత్ సాగర్, సీఈవో అకాశ్ సాగర్ చోప్రాతో పాటు నటీనటులు, యూనిట్ సిబ్బంది పాల్గొన్నారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ, "రామాయణం, భాగవతం, మహాభారతం మన జీవితంలో, సంస్కృతిలో ఒక భాగం. అలాంటి గొప్ప దృశ్య కావ్యాన్ని తెరకెక్కించడం అందరికీ గొప్ప ప్రేరణను ఇస్తుంది. భారతీయ వసుధైక కుటుంబం గురించి ఒక భావన కల్పించడానికి శ్రీమద్ భాగవతం (పార్ట్ -1) సినిమాను తెరకెక్కిస్తున్న సాగర్ పిక్చర్స్ సంస్థకు అభినందనలు. 40 ఏళ్ల కిందట రామానంద సాగర్ గారు నిర్మించిన రామాయణం సీరియల్ దూరదర్శన్‌లో వస్తుందంటే రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉండేవి. ఆ సీరియల్ వల్ల దూరదర్శన్ ప్రజలకు చేరువైంది. కోవిడ్ సమయంలోనూ మరోసారి రామాయణం ప్రసారం చేసి ప్రపంచ రికార్డును సృష్టించింది.ఇప్పుడు మూడో తరం వారు శ్రీమద్ భాగవతాన్ని సినిమాగా తెరకెక్కిస్తున్నందుకు అభినందనలు. ఈ సినిమా విజయవంతం కావాలి. రానున్న రోజుల్లో రామాయణం సీరియల్ ను మించి రికార్డు సృష్టిస్తుంది. దేశంలోనే అద్భుతమైన సినిమాగా రాణించాలి. అందుకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది. ప్రతిష్టాత్మక చిత్రాన్ని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్మించడం సంతోషకరం. రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ప్రత్యేకమైన ఈ స్టూడియో ఇక్కడ ఉండటం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌లో రామోజీ ఫిల్మ్ సిటీ స్ఫూర్తిగా ప్రణాళికలు రచిస్తున్నాం.." అని ముఖ్యమంత్రి చెప్పారు.తిరుమలగిరిలో రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం 4:20కు హెలికాప్టర్లో చేరుకుని, సభా వేదికపైకి వచ్చారు.సభ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం ఇచ్చిన తుంగతుర్తి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తుంగతుర్తి ప్రాంతం తెలంగాణ సాయుధ పోరాటంలో విశేష స్థానం కలిగిన ఉద్యమాల గడ్డ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఈ ప్రాంతానికి వస్తూ సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టడం ప్రజల అదృష్టమన్నారు.అతను దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి తుంగతుర్తి, అడ్డగూడూర్, శాలిగౌరారం ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా బునాదిగాని కాలువ పనులు పూర్తి చేయాలని, అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు కాలువ వెడల్పు పెంచాలని చెప్పారు. అడ్డగూడూర్, నాగారం కొత్త మండలాలకు ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఉద్యమాల గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వాలు పేదల సంక్షేమం పట్టించుకోలేదని, 9 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.తుంగతుర్తి అభివృద్ధికి సహకారం అందిస్తానని, పెండింగ్‌లో ఉన్న లింకు రోడ్లను పూర్తిచేస్తామని తెలిపారు. కొత్త మండలాలకు కార్యాలయాల నిర్మాణానికి నిధులు ఇచ్చినట్లు తెలిపారు.తన సొంత మండలం తాటిపాములపై ప్రేమతో తుంగతుర్తి అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. బునాదిగాని కాలువ కోసం 200 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కాలువ కోసం భూసేకరణ బాధ్యత స్థానిక ప్రతినిధులదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్న రోజును పండుగ దినంగా పేర్కొన్నారు.గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదని, రేషన్ కార్డులు లేక బియ్యం కొనే వీలు లేక ఇబ్బంది పడ్డారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీకి తిరుమలగిరి కేంద్రంగా ఎంపిక చేశామని, సూర్యాపేట జిల్లాలో కూడా సన్న బియ్యం పంపిణీ చేశామని తెలిపారు.తుంగతుర్తి మండలానికి 1000 కోట్ల రూపాయలతో సాగునీరు అందించే ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఉచిత బస్సు, ఉచిత కరెంట్, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకొచ్చామని చెప్పారు. పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడులు అందిస్తున్నామని, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.పెద్దకుటుంబ పాలనను అరికట్టి ప్రజల పాలన తీసుకొచ్చామని, బిఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని ఆరోపించారు. తిరుమలగిరి మున్సిపల్‌లో పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కాలేజీగా, జూనియర్ కాలేజీకి కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. తిరుమలగిరి ప్రాంతం చరిత్రలో గొప్ప సాయుధ పోరాట యోధులను ఇచ్చిన గడ్డ అని చెప్పారు.9 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేయడం, పాత కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ మన్నిస్తుంటే, కొత్తగా కట్టిన కాళేశ్వరం మూడు సంవత్సరాల్లో పనికిరాకుండా పోయిందని విమర్శించారు. మహిళా సంక్షేమం కోసం ఆర్టీసీ బస్సులు, పాఠశాలల అభివృద్ధి, మహిళా సంఘాలకు రుణాలు, బస్సులు, పెట్రోల్ బంక్‌లు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు.తుంగతుర్తికి గోదావరి జలాలు తీసుకువస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలను కోరారు. తెలంగాణను 1 బిలియన్ డాలర్ల ఎకానమిగా మార్చే లక్ష్యాన్ని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 2024-2034 మధ్యకాలంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

భూములను లాక్కోవాలని చూస్తోందంటూ ఫిర్యాదు చేశారు. పచ్చని పంట పొలాలను లాక్కుంటే తమ పరిస్థితి ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అవసరమైతే గ్రామానికి కూడా వస్తానని జగన్ చెప్పారు.మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ మాట్లాడుతూ.. కరేడులో భూసేకరణ వెనుక పెద్ద కుట్రలు ఉన్నాయన్నారు. ఆల్రెడీ ఇండోసోల్‌కు భూములు తీసుకుని మళ్ళీ భూసేకరణ ఎందుకు? అంటూ ఆయన ప్రశ్నించారు. "పచ్చని పంటపొలాలను లాగేసుకుంటామంటే ఒప్పుకోం. వైఎస్ జగన్‌ని కలిసి ప్రభుత్వ కుట్రలను వివరించాం. ఇండోసోల్ కి ఆల్రెడీ భూములు ఎలాట్ చేసి ఇప్పుడు మరోచోట ఇస్తామంటూ భూములు సేకరించటం కరెక్ట్ కాదని మధుసూదన యాదవ్ అన్నారు.కరేడు గ్రామ రైతు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా రైతుల సమస్యలను వైఎస్ జగన్‌కి వివరించాం. మాకు అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. జగన్ మా గ్రామానికి వస్తానన్నారు. మా ప్రాణామైనా ఇస్తాం.. కానీ ప్రభుత్వానికి మా భూములు ఇవ్వం. పరిశ్రమల పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారు. ఇండోసోల్ పేరుతో భూ వ్యాపారం చేస్తామంటే సహించం. సెంటు భూమి కూడా ఈ ప్రభుత్వానికి ఇచ్చేదిలేదుఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ.. "మా హయాంలో రామాయపట్నం పోర్టు తెచ్చినప్పుడు ఒక్క సమస్య కూడా రాలేదు. బాధితులకు నచ్చచెప్పి పునరావాసం కల్పించాం. ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కావాల్సిన భూములు కూడా ఇచ్చాం. కానీ చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేసింది. ఇండోసోల్‌ను బలవంతంగా మరో చోటకు తరలించాలని చూస్తోంది. కరేడులో అన్ని రకాల పంటలు పండుతాయి.

జగన్ వద్ద రైతుల ఆవేదన

..సంవత్సరం పొడవునా పంటలు పండే గ్రామం అది. రెండున్నర వేల మత్స్యకార కుటుంబాలను ఖాళీ చేయించాలని చూస్తున్నారు. ఎస్టీలంతా గ్రామంలోని పొలాల్లో పనులు చేసుకుని బతుకుతారు. వారిని కూడా వెళ్లగొట్టాలని చూస్తున్నారు. కరేడులో 18 వేల మంది ఉన్నారు. వారందరినీ రోడ్డున పడేయాలని చూడటం కరెక్ట్ కాదు. సముద్రం ఒడ్డున 30కిమీ వరకు భూములు లాక్కునే కుట్రలు జరుగుతున్నాయి. అనేక గ్రామాలను కబళించడానికి ప్రయత్నం చేస్తున్నారు" అని మాధవరావు మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిన్నారికి నామకరణం చేశారు. తల్లిదండ్రుల అభీష్టం మేరకు కెవిన్ అనే పేరు పెట్టారు. తమ కుమారుడికి నామకరణం చేయాలని గోపాలపురం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ ప్రెసిడెంట్ కొండాబత్తుల గిరి, జ్యోతి దంపతులు వైఎస్ జగన్‌ను కోరారు. గిరి, జ్యోతి దంపతుల కోరిక మేరకు కెవిన్ అనే పేరు పెట్టి, చిన్నారిని లాలించారు. తమ కుమారుడికి వైఎస్ జగన్ నామకరణం చేయటంపై గిరి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష కేంద్రం నుండి విజయవంతంగా తిరిగి రావటంపై హర్షం వ్యక్తం చేశారు. శుక్లాతోపాటు ఆయన టీమ్‌కు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఇది భారత్ గర్వించదగిన సమయం అంటూ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం సురక్షితంగా భూమికి చేరుకుంది.

# నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

అచ్చోసిన ఆంబోతుల్లా కొందరు వైకాపా నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. ఇసుక అక్రమాలకు పాల్పడ్డానని పేర్నినాని ఆరోపిస్తున్నారు. నేను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేస్తా..పేర్ని నాని చేస్తారా? గతంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా కొడాలి నాని, రవాణా శాఖ మంత్రిగా పేర్ని నాని.. అమాయకుల పేర్ల మీద కోట్లాది రూపాయల రుణాలు దండుకున్నారు. దీనిపై ప్రమాణం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా.ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ పట్టాలు పంపిణీ చేసింది మీరు కాదా?. కులాల మధ్య, కుటుంబాల మధ్య గొడవలు సృష్టించే స్థాయికి పేర్ని నాని దిగజారారు. రప్పా.. రప్పా నరికేయమని చెప్పే వారిని సైకో అంటారా? అలా అనడం తప్పు అని చెప్పే మమ్మల్ని సైకో అంటారా?" అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు.మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై కూటమి మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాని రవాణా శాఖ మంత్రిగా, కొడాలి నాని పౌరసరఫరాల శాఖ మంత్రిగా భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అమాయకుల పేర్ల మీద కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. పైగా నేను ఇసుక అక్రమాలకు పాల్పడ్డానంటూ ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మరి పేర్ని నాని కూడా ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా అని కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. చివరికి కులాల మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే స్థాయికి పేర్ని నాని దిగజారారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ పట్టాలు పంపిణీ చేసింది ఎవరు? అని నిలదీశారు. పేర్ని నాని బందరుకే కాదు... మన రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు అంటూ ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై కూటమి మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాని రవాణా శాఖ మంత్రిగా, కొడాలి నాని పౌరసరఫరాల శాఖ మంత్రిగా భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అమాయకుల పేర్ల మీద కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. పైగా నేను ఇసుక అక్రమాలకు పాల్పడ్డానంటూ ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మరి పేర్ని నాని కూడా ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా అని కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. చివరికి కులాల మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే స్థాయికి పేర్ని నాని దిగజారారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ పట్టాలు పంపిణీ చేసింది ఎవరు? అని నిలదీశారు. పేర్ని నాని బందరుకే కాదు... మన రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు అంటూ ఎద్దేవా చేశారు. వ్యవస్థీకృత హత్య అని భాజపా పై మండిపడ్డారు.బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీ జీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు.బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు.

# వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం.వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం.. తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం చేశారు.సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న రాక్షస పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాజ్యాంగాన్ని, చట్టాలను చంద్రబాబు ప్రభుత్వం చాలా దారుణంగా దుర్వినియోగం చేస్తోంది. దీన్ని నియంతృత్వం అనాలా..? ఏమనాలి.?. అన్ని వ్యవస్థలను చంద్రబాబు దారుణంగా వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీశారు. టీడీపీ చెప్పినట్టు వినకపోతే వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా తప్పుడు కేసులు కోసం వాడుతున్నారు.వైఎస్సార్‌సీపీ సమావేశానికి వెళ్తున్నందుకు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేశారు. టీడీపీ వాళ్ళు గుడివాడలో దారి కాసి గొడవలు చేశారు. పోలీసులు ఉండగానే గంటన్నర సేపు గుండాలు మహిళ జెడ్పీ చైర్మన్‌పై దాడికి దిగారు. పోలీసులు రక్షణలో వాళ్ళు దాడులు చేశారు.కారుని పోలీసులు తాళ్ళు కట్టి తీసుకెళ్లాలని యత్నించారు.పోలీసులు దాడి చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీ నాయకులు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేస్తుంటే ఆపే ప్రయత్నం చేయలేదు. దాడులు జరపకుండా నిలువరించలేదు. తాము అధికారంలో ఉన్నామని,మా గురించి ఎవరు గొంతెత్తి మాట్లాడకూడదనిదాడులు చేస్తున్నారు.పోలీసులు ఎందుకు ఇంత దారుణంగా వ్యవహరిస్తున్నారు. ఈరోజు తప్పించుకోవచ్చు కానీ అందరూ చట్టం ముందు నిలబడాల్సి ఉంటుంది. దాడి చేసి తిరిగి ఉప్పాల రాముపై అక్రమ కేసు పెట్టారు. మాదాల సునీత అనే మహిళతో ఫిర్యాదు చేయించారు. ఆమె ఫ్లెక్సీలు చించారు. గాయం అయితే కారుతో గుద్దినట్టు కేసు పెట్టారు. ఉప్పాల రాము వెనకాల సీట్లు కూర్చొని ఉంటే ఆయన గుద్దించినట్టు కేసు పెట్టారు.ఎలాగైనా కేసులు పెడతాం అన్నట్టు ఇష్టానుసారం కేసులు పెట్టేస్తున్నారు. హైకోర్టు అన్ని కోర్టులకు మెకానికల్‌గా రిమాండుకు పంపొద్దు అని ఆదేశాలు ఇచింది. న్యాయస్థానాలపై భయం లేకుండా ఇలాంటి కేసులు పెడుతున్నారు. వైఎస్ జగన్ బంగారు పాళ్యం పర్యటనకు వేలాది మంది రైతులు వచ్చారు. దానికి ఎల్లో మీడియా ఫోటోగ్రాఫర్ వస్తే దాడి చేశారని కేసు పెట్టారు.ఎఫ్ఐఆర్‌ని మార్చి మరి తప్పుడు కేసు పెట్టారు.

# కోర్టు డైరెక్షన్ లోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు

వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం.వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం.. తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం చేశారు.సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న రాక్షస పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాజ్యాంగాన్ని, చట్టాలను చంద్రబాబు ప్రభుత్వం చాలా దారుణంగా దుర్వినియోగం చేస్తోంది. దీన్ని నియంతృత్వం అనాలా..? ఏమనాలి.?. అన్ని వ్యవస్థలను చంద్రబాబు దారుణంగా వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీశారు. టీడీపీ చెప్పినట్టు వినకపోతే వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా తప్పుడు కేసులు కోసం వాడుతున్నారు.వైఎస్సార్‌సీపీ సమావేశానికి వెళ్తున్నందుకు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేశారు. టీడీపీ వాళ్ళు గుడివాడలో దారి కాసి గొడవలు చేశారు. పోలీసులు ఉండగానే గంటన్నర సేపు గుండాలు మహిళ జెడ్పీ చైర్మన్‌పై దాడికి దిగారు. పోలీసులు రక్షణలో వాళ్ళు దాడులు చేశారు.కారుని పోలీసులు తాళ్ళు కట్టి తీసుకెళ్లాలని యత్నించారు.పోలీసులు దాడి చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీ నాయకులు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేస్తుంటే ఆపే ప్రయత్నం చేయలేదు. దాడులు జరపకుండా నిలువరించలేదు. తాము అధికారంలో ఉన్నామని,మా గురించి ఎవరు గొంతెత్తి మాట్లాడకూడదనిదాడులు చేస్తున్నారు.పోలీసులు ఎందుకు ఇంత దారుణంగా వ్యవహరిస్తున్నారు. ఈరోజు తప్పించుకోవచ్చు కానీ అందరూ చట్టం ముందు నిలబడాల్సి ఉంటుంది. దాడి చేసి తిరిగి ఉప్పాల రాముపై అక్రమ కేసు పెట్టారు. మాదాల సునీత అనే మహిళతో ఫిర్యాదు చేయించారు. ఆమె ఫ్లెక్సీలు చించారు. గాయం అయితే కారుతో గుద్దినట్టు కేసు పెట్టారు. ఉప్పాల రాము వెనకాల సీట్లు కూర్చొని ఉంటే ఆయన గుద్దించినట్టు కేసు పెట్టారు.ఎలాగైనా కేసులు పెడతాం అన్నట్టు ఇష్టానుసారం కేసులు పెట్టేస్తున్నారు. హైకోర్టు అన్ని కోర్టులకు మెకానికల్‌గా రిమాండుకు పంపొద్దు అని ఆదేశాలు ఇచింది. న్యాయస్థానాలపై భయం లేకుండా ఇలాంటి కేసులు పెడుతున్నారు. వైఎస్ జగన్ బంగారు పాళ్యం పర్యటనకు వేలాది మంది రైతులు వచ్చారు. దానికి ఎల్లో మీడియా ఫోటోగ్రాఫర్ వస్తే దాడి చేశారని కేసు పెట్టారు.ఎఫ్ఐఆర్‌ని మార్చి మరి తప్పుడు

## అంగరంగ వైభవంగా సెంట్రల్ హౌస్ గోడౌన్ నందు తాయమ్మ అవ్వ పూజా కార్యక్రమం







**జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యఅతిథిగా సెంట్రల్ వేరే హౌస్ గోడౌన్ హమాలీ యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షురాలు కృష్ణమ్మ పూజా కార్యక్రమం నిర్వహించారు ఆదోని మునిసిపాలిటీ పరిధిలోని మార్కెట్ యాడ్ సమీపాన ఉన్నటువంటి సెంట్రల్ వేరే హౌస్ బియ్యం గోడన్ నందు శ్రీ తయమ్మ అవ్వ గుడి నందు అమ్మవారికి పంచామృతాభిషేకం మరియు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కమిటీ నందు సెంట్రల్ వేరే హౌస్ హమాలి యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షురాలు ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జి గుడిసె అది కృష్ణమ్మా టీడీపీ మరియు సెంట్రల్ వేరే హౌస్ గోడౌన్ హమాలీ యూనియన్ సంఘం సలహాదారుడు టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్ ను హమాలీ యూనియన్ కమిటీ అధ్యక్షులు బండారి కృష్ణ కార్యదర్శి జీ సి క్రిష్టప్ప ఉపాధ్యక్షులు బండారి మారెప్ప కమిటీ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్టాడుతూ మా హమాలి యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అమాలి యూనియన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే బి రాము రమేష్ వినోద్ ఉరుకుందు ఈరన్న రాము స్ అంజి బి రమేష్ చిన్న లక్ష్మణ్ రామాంజి ఎలాప్ప ముని దానప్ప గోపాల్ మీ వీరేషు కిష్టప్ప సి అంజి కేపీ లక్ష్మణ మొదలగు సంఘము సభ్యులు పెద్ద ఎతున్న పాలుగోన్నారు

## ఆదోని డివిజన్ లో శారదని కేతన్ ప్రైవేట్ పాఠశాల బయట బహిరంగంగా ఫీజులు పట్టిక వేయాలి. అలాగే ఫీజుల విషయంలో విచారణ చేసి తక్షణమే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డి.ఎస్.ఎఫ్ డిమాండ్



**జూలై 15 (అఖండ భూమి న్యూస్):** అనంతరం కార్యాలయంలో ఇన్చార్జ్ సార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి %ఋఖీ% జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మురళి మాట్లాడుతూ.......అలాగే ఆదోని డివిజన్ లో ఉన్నటువంటి శారదని కేతన్ ప్రైవేట్ పాఠశాల లో ఫీజుల విషయంలో విచారణ చేసి, అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఫీజులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు... అలాగే స్కూల్ ఫీజు బుక్స్ ఫీజు యూనిఫామ్ ఫీజు బస్సు అంటూ ఇలా అనేక రకాలుగా విద్యార్థులకు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు... సరే, కనీసం ఫీజులకు తగ్గట్టు అన్న పాఠశాలలో కనీసం పిల్లలకు ఆడుకోవడానికి గ్రౌండ్ లేదు ఉందా, లేదు....?? పార్కింగ్ ప్లేస్ కూడా లేదు... అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారు.... ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే శారదాని కేతన్ ప్రైవేట్ పాఠశాల పై విచారణ చేసి తక్షణమే పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా కోరుతున్నాము...... ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ మండల కార్యదర్శి వినోద్ విక్రమ్ రమేష్ కిరణ్ అబ్దుల్లా వరుణ్ తేజ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## సాగు చేసిన పంటకి ఇన్సూరెన్స్ తప్పనిసరి





**పుల్లల చెరువు జూలై 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్లమరియు పిడికిటి వానిపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న , పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఈ. వెంకటరమణ మాట్లాడుతూ మొక్కజొన్న, పత్తి, పంటలో యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు అలాగే ఖరీఫ్ 2025 క్రాప్ ఇన్సూరెన్స్ విధి విధానాలు ప్రభుత్వం విడుదల చేసింది అని తెలిపారు ఇందులో భాగంగా పి ఎం ఎఫ్ బి వై (పంట కోతల ఆధారిత ఇన్సూరెన్స్) దీని క్రింద ఆరు రకాల పంటలు అనగా వరి, కంది, నువ్వులు, మినుములు, సజ్జలు, మిరప పంటలకు ఆర్డబ్ల్యూబిసిఐఎస్ ఇన్సూరెన్స్ (వాతావరణం ఆధారిత ఇన్సూరెన్స్) ఇందులో రెండు రకాల పంటలు పత్తి, వేరుశనగకు ఇన్సూరెన్స్ వర్తింపబడుతుందన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు ఎకరానికి కంది రూపాయలు 430 ,వరి రూ 860, మిరప రూ 4500, మినుము రూ 205, నువ్వులు రూ 180 చెల్లించి తమ పేర్లను క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు చేయించుకోవలసినదిగా తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. గోపి కృష్ణ , ఎ ఈ ఓ మంత్రు కోటేశ్వరరావు నాయక్, ఆర్ ఎస్ కె సిబ్బంది ప్రేమ్ కుమార్, రాంబాబు మరియు రైతులు పాల్గొనారు .

## అమ్మ పేరుతో వేసే మొక్కకి రోజు నీరు పోసి ప్రాణం పోద్దాం .. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 15 (అఖండ భూమి న్యూస్):** భారత ప్రభుత్వం మై భారత్ కాకినాడ జిల్లా వారి సహకారంతో మణిర్ణికర్ణిక యువజన సంఘము ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం స్థానిక గోకవరం రోడ్ లోని జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వచడం జరిగింది . ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారత దేశం అంతా తల్లి పేరు మీద మొక్క నాటే కార్యక్రమం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ లో వినూత్నంగా ఈ కార్యక్రమం జరుగుతుందని యువత అంత అమ్మ మీద చూపించే ప్రేమ ఈ మొక్క మీదచూపించాలని,భవిష్యత్తు తరాలకు కలుషితం లేని పర్యావరణాన్ని అందించాలని అన్నారు టీం మణికర్ణిక నిస్వార్థంగా చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో మన నియోజక వర్గంలో జరగడం హర్షనీయం అన్నారు. మణికర్ణిక యువజన సంఘ అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ పర్యావరణ పరిరక్షణ కూడా అమ్మ తోనే సాధ్యం అని అమ్మ మీద ప్రేమ తో మనం వేసే మొక్కకి రోజు నీరు పోసి ప్రాణం పోద్దాం అని అన్నారు కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారవు గారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని విద్యార్థులు అంతా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయ్యాలని కోరారు అనంతరం పర్యావరణ పరిరక్షణ మీద పెట్టిన వ్యాసారచన పోటీలలో విజేతలకు గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్, మేమేంటోను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఏవిఎస్ చంద్రశేఖర్,టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, టీం మణికర్ణిక ఉప అధ్యక్షులు శ్రీనివాస్,టీం సభ్యులు వీరబాబు,చిక్కాల మణికంత,రమేష్,స్వామి,నాని,మణికంత,కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవ వేడుకలు



**జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్.ఆర్.లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవి,ముఖ్య అతిథులు వి.రమేష్ నాయుడు ,ఎస్.లోక్య నాయక్,వకేషనల్ ఉపాధ్యాయులు రామాంజనేయులు,భార్గవి ప్రియా ఆధ్వర్యంలో జరిగాయి..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవి ముఖ్య అతిథులు ఎస్.రమేష్ నాయుడు,ఎస్.లోక్య నాయక్,వకేషనల్ ఉపాధ్యాయులు రామాంజనేయులు,భార్గవి ప్రియా మాట్లాడుతూ 2014 సంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూలై 15ని ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవంగా ప్రకటించిందని,యువతకు ఉపాధి, మంచి పని మరియు వ్యవస్థాపకత కోసం నైపుణ్యాలను సమకూర్చడం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను జరుపుకోవడానికి అని 15 జూలై 2025 ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం నేడు 10వ వార్షికోత్సవాన్ని జరుతున్నామని తెలియజేశారు....తదితరులు వకేషనల్ ఉపాధ్యాయులు రామంజినేయులు,భార్గవి ప్రియా గార్లను సన్మానించడం జరిగింది...ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి,బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వీరచంద్ర యాదవ్,బి.శ్రీనివాసులు,నిర్మల,మహేశ్వరి, శ్రీరాములు,చక్రపాణి,బ్రహ్మానంద రెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## అశోక్ గజపతిరాజు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా నియమితులైన సందర్భంగా మంగళవారం నాడు విజయనగరంలోని అశోక్ బంగ్లా వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అశోక్ గజపతి రాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయనగరం శాసనసభ్యులు అదితి గజపతి రాజు తో కొంతసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ నాయకులకు, నిజాయితీ నాయకులకు పార్టీలో గుర్తింపు ఉంటుందని, దానికి నిదర్శనం అశోక్ గజపతి రాజు అని అన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బి.సి సెల్ నాయకులు మరడన తవిటి నాయుడు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామక్రిష్ణ, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, మండల కన్వీనర్ జోగి భుజంగరావు, కొమరాడ మండల రైతు అధ్యక్షులు బత్తిలి శ్రీను, తదితరులు ఉన్నారు.

## యువ క్రికెటర్ కు అభినందనలు కావలి ఎమ్మెల్యే దగుబాటి వెంకటకృష్ణారెడ్డి



**కావలి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపిఎల్) లో చోటు సంపాదించుకున్న కావలి పట్టణానికి చెందిన యువ క్రికెటర్ భార్గవ్ మహేష్ కు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం అభినందనలు తెలిపారు. కావలి క్రికెట్ అకాడమీ (కేసిఏ) పర్యవేక్షణలో భార్గవ్ శిక్షణ పొంది ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లోని కాకినాడ కింగ్స్ జట్టుకు ఎంపిక కావటం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ వంటి ప్రతిష్టాత్మక లీగ్ లో భార్గవ్ కు అవకాశం లభించటం కావలి పట్టణానికి గర్వకారణం అని ఆయన తెలిపారు..

## ఎమ్మెల్యే బండారుకు కృతజ్ఞతలు తెలిపిన ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్.



**ఆలమూరు. జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడానికి విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం వాడపాలెంలోని ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకుని ఎమ్మెల్యేను కలుసుకొని ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకున్న ఆలమూరు జూనియర్ కళాశాల భవనాలు తొలగించాల్సిందిగా ఆర్ అండ్ బి 2019లో నివేదిక ఇచ్చిందని, మరలా ఆర్ అండ్ బి అధికారులు సోమవారం కళాశాల పాత భవనాలను పరిశీలించి పూర్తిగా తొలగించాలని గత నివేదికను సమర్థిస్తూ మరో మారు నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అలాగే నూతన కళాశాల భవనం నిర్మితమయ్యే వరకు ప్రస్తుతం ఆలమూరు జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఎమ్మెల్యే సత్యానందరావు కృషితో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం ఉన్న ఆధునిక నిర్మాణాలకు జతగా మరో నాలుగు తరగతి గదుల నిర్మాణంతో పాటు కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సైతం అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## నేతాజీ స్కూల్ విద్యార్థిని దివ్యశ్రీకి కూచిపూడిలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం.



**ఆలమూరు, జూలై 15 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నం నాట్యరవళి సంగీత, నృత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 36వ ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డ్యాన్స్ పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ స్కూల్లో 7వ తరగతి చదువుచున్న గుండుబోగుల దివ్యశ్రీట్క చిన్న వయస్సులో కూచిపూడిలో మంచి ప్రతిభ కనబరచి ప్రేక్షకులను అబ్బురపరచడంతో రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం కైవసం చేసుకుంది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసు, ప్రిన్సిపాల్ టి. అరుణ, దూలం స్వామి సూర్యనారాయణ(అయ్యప్ప), సిద్ధిరెడ్డి సూరిబాబు, మద్దూరి ప్రసాద్, రాజశేఖర్, పోలావతి, సుంకర దుర్గ, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## భారతరత్న పెరుంతలైవార్ కుమారస్వామి కామరాజ్ 122 వ జయంతి



**యానం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** భారతరత్న,స్వాతంత్ర్య కార్యకర్త- రాజకీయ నాయకుడు- రాజనీతిజ్ఞుడు- ముద్రాసు రాష్ట్ర 3వ ముఖ్యమంత్రి,పెరుంతలైవార్ కుమారస్వామి కామరాజ్ 122 వ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్,సి.ఐ- అడలర్సన్,ఎస్సై-శేరు నూకరాజు,కొల్లు ప్రసాద్,మట్టపర్తి శ్రీను తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ మాట్లాడుతూ కామరాజ్ 1903 జూలై 15న మద్రాస్ ప్రెసిడెన్సీలోని విరుదుపట్టిలో కుమారస్వామి నాడార్ మరియు శివకామి అమ్మాళ్ దంపతులకు జన్మించారని,కామరాజ్ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి జలియన్ వాలాబాగ్ మారణకాండ ద్వారా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడానికి ప్రేరణ పొందిన కామరాజ్ బ్రిటీష్ రాజు కి వ్యతిరేకంగా గళం విప్పిన కార్యకర్త, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు 3 సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కామరాజ్ 1952 నుండి 1954 వరకు లోకసభ సభ్యునిగా పనిచేసి తరువాత ఏప్రిల్ 1954లో మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని దాదాపు 100 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్ర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో పేద-బడుగు- బలహీనవర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారని,పిల్లలకు ఉచిత విద్య మరియు పాఠశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం పథక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి కామరాజ్ అని ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ తెలిపారు.

## షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీలకే చెందాలి



ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు “మొట్టడం రాజబాబు “

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 15 (అఖండ భూమి న్యూస్):** 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలన్ని ఆదివాసీలకే ఉండాలని భారత్ ఆదివాసీపార్టీ ప్రతిపాదించిదని భారత్ ఆదివాసీపార్టీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని దుంగర్ పూర్ వేదికగా జరుగుతున్నా జాతీయస్థాయి ఆదివాసీ సమావేశంలో దేశంలోని వివిధ ఆదివాసీ రాజకీయ పార్టీలు,ఆదివాసీ సంఘాలు హాజరైనాయని,ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి హాజరైన భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలు శతశాతం స్థానిక ఆదివాసీలతో నియమించే జిఓ ఎంఎస్ నెం3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని,ఆ జిఓ స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని పోరాడుతున్నామని,షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాల్సింది గిరిజన సలహా మండలి అని,ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరమైనా గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయలేదని,ముందుగా గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో ఈ మధ్యనే గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసారని,ఆదివాసీల పోరాట విజయని, త్వరలోనే గిరిజన సలహా మండలి ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కూడా ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ,షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం జాతీయస్థాయిలో కూడా ఉండాలని భారత్ ఆదివాసీపార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోత్ పార్లమెంట్ లో మాట్లాడాలని భారత్ ఆదివాసీపార్టీ జాతీయ అధ్యక్షులు మోహన్ లాల్ రోత్ సూచించారు.పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని,బోగస్ గిరిజన కుల ధృవీకరణ పత్రాలతో గిరిజన హక్కులు పొందుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు రాజబాబు కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి భారత్ ఆదివాసీపార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి సరియం కన్నప్పరాజు పాల్గొన్నారు.

## చాయ్ విత్ జనసైనిక్స్ నెల్లూరు 16వ రోజు 4వ డివిజన్

**నెల్లూరు జూలై 15 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధికి ఆమడ దూరాన మగ్గుతున్న 6 గిరిజన గ్రామాల కోసం 6 కోట్లతో బీటీ రోడ్డు మరియు వంతెన నిర్మిస్తూ నిస్వార్థంగా పనిచేసే నాయకుడు అద్భుతాలు సృష్టించవచ్చు అని నిరూపిస్తున్న డిప్యూటీ సీఎం,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ముందుకు నడిపిద్దాం. పెద్దన్న చిరంజీవితో పెద్దాయన అజయ్ అన్న కి ఉన్న సాన్నిహిత్యం గురించి ఇన్స్టంట్ గా అధికార దాహంతో వచ్చిన అవివేకులకు ఏమి తెలుసు. కిషోర్ గునుకుల-జనసేన పవనన్న ఎంతగానో అభిమానించే నెల్లూరు లో తమ సొంత వాడైతే బాగుంటుందని ఏరి కోరి మెగా సోదరులు జిల్లా పర్యవేక్షకులు గా వేములపాటి అజయ్ అన్నను నియమిస్తే.... ఇక్కడి నుంచే ఆయన్ని కొంత మంది అవివేకులు వారి స్థాయికి మించి విమర్శించినా జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ నిర్ణయమే తన శిరోధార్యం అంటూ పార్టీని క్రమబద్ధీకరిస్తున్న మా పెద్దాయన,జిల్లా పర్యవేక్షకులు,ఏపీ టిడ్కో చైర్మన్,జాతీయ మీడియా ప్రతినిధి,క్రమశిక్షణ విభాగ హెడ్ వేములపాటి అజయ్ సూచనలతో నగరంలో 54 డివిజన్ల కార్యకర్తలను కలిసే విధంగా సూచించిన చాయ్ విత్ జనసైనిక్స్ అనే కార్యక్రమం ఈరోజు 4వ డివిజన్లో అనుదీప్ రెడ్డి,సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి,కార్యాలయ ఇంచార్జ్ జమీర్ తదితరులతో మైపాడు గేట్ సెంటర్ నందు సరదాగా సాగింది.



అఖండ భూమి

బుధవారం 16-07-2025

# ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారి పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటాం : అర్బన్ సీఐ రమేష్



**చిలకలూరుపేట జూలై 15 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థినుల భద్రతకు సంబంధించి అర్బన్ సీఐ పి. రమేష్ మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గాంధీనగర్, సుబ్బయ్యతోట, శారదా హైస్కూల్, ఈస్ట్ క్రిస్టియన్ పేట, బీఆర్ఐజీ పండరీపురం వంటి అనేక విద్యాసంస్థలు ఉన్నాయని, ఇక్కడ చాలా మంది యువత చదువు నిమిత్తం పాఠశాలలకు, కళాశాలలకు వస్తున్నారని ఆయన తెలిపారు.కొంతమంది ఆకతాయిలు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే, వచ్చే సమయాల్లో ఆ సెంటర్ల వద్ద నిలబడి ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్నారని సమాచారం అందిందని సీఐ రమేష్ వెల్లడించారు. ఈ సమాచారం నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో కొన్ని టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీమ్‌లు ప్రతిరోజు అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు."ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిని తీసుకువచ్చి సరిగా కౌన్సిలింగ్ చేసి పంపిస్తున్నాం. కానీ, మరలా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, అటువంటి వ్యక్తులపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తాం," అని సీఐ రమేష్ హెచ్చరించారు.విద్యార్థులంతా మైనర్లు అని, వారి జోలికి వెళ్లొద్దని ఆయన యువతకు సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలనే ఆశయంతో వస్తున్నారని, అటువంటి వారిని రోడ్లపైన నిలబడి ఈవ్ టీజింగ్ చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు. ఇకపై రోడ్ల మీద ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులు కనిపించినట్లయితే, చట్టపరంగా కఠినమైన చర్యలుతీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తొలి హెచ్చరికగా కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామని, ఈసారి రిపీట్ అయితే కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని సీఐ రమేష్ తెలిపారు.

# తూర్పుగోదావరి జిల్లా అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమింపబడిన సత్తి బుల్లిరెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా జూలై 15 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సత్తి బుల్లిరెడ్డి ని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారు నియమించారని చెబుతూ నియామక పత్రాన్ని కూడా అందజేశారు అన్నారు. సత్తి బుల్లి రెడ్డి నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారని ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే దివంగత నేత తేతలి రామారెడ్డి (చిన్నబ్బాయి) మార్గదర్శకం లో కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించారని అందువలన కాంగ్రెస్ పార్టీ బుల్లి రెడ్డిని గుర్తించి అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలకు వివరించి తద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి బుల్లిరెడ్డి గతంలో అందించిన సేవలకు గుర్తుగా ఈ పదవి బుల్లి రెడ్డికి లభించిందని అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచిన అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు పొంది నాడు మాజీ ఎమ్మెల్యే తేతలి రామారెడ్డి, మాజీ సర్పంచ్ నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి బుల్లిరెడ్డి విశేష కృషి చేసే వారిని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లి రెడ్డి సేవలను కొనియాడారు. ఈ అభినందన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, నూతనంగా నియమింపబడ్డ అనపర్తి కోఆర్డినేటర్ సత్తి బుల్లి రెడ్డి, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడియార్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు జేటి రామారావు, బిక్కవోలు మండలం కొల్లి చిన్న, జిల్లా సెక్రెటరీ దాసరి లవ రాజు, డిసిసి సెక్రటరీ కె వి ఆనంద్ కుమార్, నిడదవోలు మండలం ప్రచార కమిటీ చైర్మన్ అరసాద రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో ఇంటింటా సంతోషం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- 37.. 41..42 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**రాజమహేంద్రవరం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో వైకాపా విధ్వంస పాలనపోయి ప్రజాపాలన రావడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. జగన్మోహన్‌రెడ్డి విధ్వంసపాలన సాగించడంతో ప్రజలు విలవిల్లాడిపోయి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినా జగన్ బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. స్థానిక 37, 41, 42 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, నాయకులు దొండపాటి సత్యంబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి తదితరులతో కలిసి డివిజన్ ఇన్‌ఛార్జులు ఉర్లంకల లోకేష్, మళ్ల వెంకటరాజు, నందివాడ దినేష్, నాయకులు నిమిష కవి తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్ లో ఫోటో అప్ లోడ్ చేశారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సాకారం కాబోతున్నట్టు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఈనెలలో సాయం చేయనున్నట్టు చెప్పారు. అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్న సీఎంకు ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. విద్యుత్ లో ఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం నూతనంగా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయించడం జరుగుతోందన్నారు. నాడు రోడ్లపై వెళ్లాలంటే నరకయాతన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సుఖంగా వెళ్లే పరిస్థితికి ప్రజా ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లక్ష్యమని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏడాది కాలంలోనే నగరంలో రూ. 250 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. అవన్నీ కూడా ప్రజల ఆలోచనలకు... వారి అవసరాలకు తగ్గట్టుగానే అభివృద్ధి పనులన్నీ జరుగుతున్నాయన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని సంక్షేమం, అభివృద్ధిని ఏడాది కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపిందని తెలిపారు. తల్లికి వందనం పథకంలో చదువుకునే పిల్లలు ఎందరున్నా వారందరికీ డబ్బులు తల్లుల ఖాతాలో వేసినా సిగ్గు లేకుండా వైసీపీ నాయకులు తాము ఇచ్చినంత మందికి కూటమి ప్రభుత్వం ఇవ్వలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. జగన్ నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలను వంచించాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మ ఒడి అని చెప్పి కేవలం ఒక్కరికే అందజేసి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అందజేశామన్నారు. 4వేలకు ఫించనును ఒకే సారి పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఏడాది పాలనలో సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలయ్యాయని, త్వరలోనే మరికొన్ని హామీలు అమలు కానున్నాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆలమూరు ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన బండారు శ్రీనివాస్.



**ఆలమూరు,జూలై 15(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం ఈనెల 20న జరగనునందున ఏర్పాట్లను కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు.ఆలమూరు మండల కూటమి నాయకులతో కలిసి ఆయన స్థానిక ఏఎం సి కార్యాలయం తోపాటు పాలకవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించనున్న మెయిన్ రోడ్ లోని ఆర్ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్ ను పరిశీలించి ఏర్పాట్లపై పలువురు నాయకుల సూచనలు సలహాలను స్వీకరించారు.ఆలమూరు ఏఎంసి చైర్పర్సన్ గా మడికి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు కొత్తపల్లి వెంకటలక్ష్మి నియమితులైన సంగతి తెలిసిందే. ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు పాల్గొంటారని అందువలన ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని పలువురు సూచించారు. ఏర్పాట్లు పరిశీలనలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాతవరం డిప్యూటీ ఎంపీడీవో గా మూర్తి బాబు బాధ్యతలు



**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు మూర్తి బాబు మంగళవారం స్వీకరించారు ఎక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేసిన ఎస్ వి ఎస్ ఎస్ మూర్తి అల్లూరి జిల్లా డుం బ ర గూడ మండలానికి బదిలీ అయ్యారు మాడుగుల పంచాయతీ ఈవోగా పని చేస్తూ పదోన్నతి పై మూర్తి బాబు డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు నాతవరం మండలంలో గల గ్రామపంచాయతీ కార్యదర్శి మండల పరిషత్ సిబ్బంది కలసి డిప్యూటీ ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు

## అన్నవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వరల్డ్ యూత్ సిల్క్ డే కార్యక్రమంలో పాల్గొన్న చిలుకూరి రాంకుమార్



**రౌతులపూడి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ "మేర యువ భారత్ కాకినాడ జిల్లా ఆద్వర్యంలో అన్నవరం ప్రభుత్వడిగ్రీ కళాశాల నందు వరల్డ్ యూత్ స్కిల్ డే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్ స్పెషల్ గెస్ట్ కింద చిలుకూరు రాంకుమార్(ఎస్ పి ఎమ్ సి ఐ ఎల్ )డైరెక్టర్ గారు పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు విద్యార్థులు నైపుణ్యం ఏ విధంగా పెంచుకోవాలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండరాజు మణికంఠ మై భారత్ వాలంటీర్లు చిట్రా పాపారావు హరిత గారు పాల్గొన్నారు

## కొప్పిగుంట గ్రామంలో అగ్ని ప్రమాదం



**కాట్రేనికోన జూలై 15 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కొప్పి గుంటలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవం సందర్భంగా గ్రామస్తులు తారాజువ్వలు వేశారు. అందులో ఒక తారాజువ్వ కొబ్బరి చెట్టుకు అంటుకుంది. దీంతో మంటలు వ్యాపించాయి. దగ్గర్లో విద్యుత్తు తీగలు, సమీపంలో ఇల్లు ఉన్నాయి. దీంతో స్థానికులు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను ఆర్పి వేశారు.

## శ్రీశైల దేవస్థానంలో యోగా శిక్షణఉచిత యోగా శిక్షణ





**శ్రీశైలం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోస్థానికులు మరియు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం ఈ రోజు చంద్రవతి కళ్యాణమండపములో నిర్వహించబడింది. రేపు 16.07.2025 కూడా ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుంది. వారంలో రెండు రోజులపాటు అనగా ప్రతీ మంగళ, బుధవారాలలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ నెల 1వ ,తేదీ నుంచి ఈ ఉచిత యోగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడ్డాయి. మనరాష్ట్రంతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో యోగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం మరియు వారి బృందం, ఒంగోలువారు ఈ శిక్షణను ఇస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముందుగా యోగాచార్య గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు మాట్లాడుతూ యోగా ప్రా శస్త్యాన్ని వివరించారు. తరువాత అందరిచేత సూక్ష్మన్యాయమాన్ని చేయించారు. అనంతరం మండూకాపరం శశాంకాసనం అర్ధ ఉష్ణాసనం, పూర్ణ ఉపాసనం, త్రికోణాసనం, పాదహస్తాసనం, వజ్రాసనాలను యోగాచార్యులు సాధకులచేత వేయించడం జరిగింది. ఆయా ఆసనాల విశేషాలను ప్రయోజనాలను వివరిస్తూ యోగాగురువులు ఈ ఆసనాలను వేయించారు. ఈనాటి శిక్షణా కార్యక్రమానికి మొత్తం 170 మందికి పైగా హాజరవ్వడం జరిగింది. ఆగమ పాఠశాల విద్యార్థులు, శివసేవకులు, స్థానికులు ఈ యోగాశిక్షణలో పాల్గొన్నారు. యోగా శిక్షణను స్థానికులు, యాత్రికులు వినియోగించుకోవాలని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు అన్నారు.యోగసాధన శారీరకంగా, మానసికంగా,ఆధ్యాత్మికంగా ఎంతో మంచిఫలితాన్నిస్తుందన్నారు.

## చెత్త నుండి సంపద వృద్ధి...

కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి...








**వెల్దుర్తి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి వెల్దుర్తి పట్టణం నందు మంగళవారం కర్నూలు డివిజనల్ అధికారి రమణారెడ్డి చెత్త నుండి సంపద వృద్ధిని పంచాయతీ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ లో భాగంగా15 వార్డులలో మంగళవారం ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కర్నూలు రమణ రెడ్డి వెల్దుర్తి 13 వార్డులో సందర్శించి గ్రామం లోని ప్రజలతో మాట్లాడారు, ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా రిక్షాలు మరియు ట్రాక్టర్ లో వెయ్యాలి అని సూచించారు, ఆ తర్వాత నక్కల తిప్ప దగ్గర ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు వర్మ కంపోస్ట్ తయారీ మరియు విక్రయాల గురించి అడిగారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ సార్ మరియు పంచాయతీ కార్యదర్శి కె లక్ష్మీనాథ్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హైవే రోడ్డు గుత్తేదారుడు నిర్వాకం



**సీతారామపురం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలంలోని 167 బి రోడ్డు నిర్మాణ భాగంలో సర్వేనెంబర్ 153-7 లో ఉన్న ఉమ్మడి బావి లబ్ధిదారులకి పరిహారం చెల్లించకుండా రోడ్డు కాంటాక్ట్ చేసేవారు పూడ్చివేశారు, ప్రభుత్వం రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి భూమి కోల్పోయే రైతులకు నష్టపరిహారం కొరకు సర్వే చేయటం జరిగినది, గతంలో సర్వే చేసిన రెవెన్యూ అధికారులు ఆ గ్రామ పరిధిలో ఉన్న వీఆర్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి ఉన్నది లేనిది, లేనిది ఉన్నట్లుగా భూమి గల రైతులను గందరగోళానికి గురి చేశారు, వారికి ఏం చేయాలో అర్థం కాక ఆర్డీవో గారికి, కలెక్టర్ గారికి అర్జీ రూపంలో తెలియజేసుకున్నారు, వారి ఆదేశాల మేరకు కొంతమంది వరకే న్యాయం చేశారు, కానీ ఇప్పుడు అన్ని పక్కాగా వివరాలు ఉన్న లబ్ధిదారులకు అన్యాయం జరిగినది, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు బాధితులకు అండగా నిలిచి, స్పందించి, వారికి ప్రభుత్వం అందించే నష్టపరిహారం అమౌంట్ మంజూరు చేయించి న్యాయం చేయాలని గుండుపల్లె గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు,

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు




**సీతారాంపురం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలంలోని అగ్రికల్చర్ ఆఫీసు నందు పక్క భాగాన వ్యవసాయ ఉత్పత్తులు రసాయన మందులతో కాకుండా కేవలం సహజ సిద్ధమైన నీమాస్త్రం, వేప కషాయం, పుల్లటి మజ్జిగ, ఆవు మూత్రం, మొదలగు వాటితో పిచికారి చేసిన పంటలు గోంగూర, మునక్కాయలు, కూరగాయల పంటలు, పండించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తాసిల్దార్ కె వి కృష్ణారెడ్డి చేత ఒక స్టాల్ ఏర్పాటు చేశారు, మనం పండించే పంటలు కేవలం రసాయనాలతో కారణ మందులు పిచికారి చేసి రైతులు పంటలు పండించి మార్కెట్లకు పంపిన అవి తినటం వల్ల మన ఆరోగ్యం మనకు తెలియకుండానే మన శరీరంలో కొన్ని అవయవాలు దెబ్బతింటు ఉన్నాయి గ్రహించవచ్చు, మనం మన పరిసరాలలో దొరికే వస్తువులతో తయారుచేసిన మందులు వాడటం వలన, వాటి ద్వారా పండించే పంటలు మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి అని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు, ప్రతి సోమవారం జరిగే ఈ ప్రకృతి వ్యవసాయ పంటలు వినియోగదారుల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు, అయినా ప్రతి ఒక్కరు కూరగాయల స్టాల్ దగ్గర బయట రేట్లు కన్నా ఇవి చాలా తక్కువ రేటుకు అమ్ముతున్నామని తెలిపారు, బెండ, గోరుచిక్కుడు, మునగాకు, గోంగూర, తదితర కూరగాయలు వచ్చే సోమవారం అందుబాటులో ఉంటాయని ప్రకృతి వ్యవసాయ అధికారులు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిఎంఎంటి సురేష్ రెడ్డి, ఎఫ్ ఎస్ బి బాల్ రెడ్డి, మల్లి బాబు, ఐ సి ఆర్ పి ఎస్ నాగలక్ష్మి, లక్ష్మీ ప్రశాంతి, శ్రీదేవి, సరోజ, దేవ సహాయం, సుల్తానా బేగం, పాల్గొన్నారు,

## చంద్రబాబు మోసాలను ఎండగడదాం

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు



**ప్రత్తిపాడు జూలై 15 (అఖండ భూమి న్యూస్):** కూటమి ఏడాది పాలనలోఎన్నికల హామీలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రజల వద్ద ఎండగడదామని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. మండలంలో పోతులూరు గ్రామంలో గిరిబాబు పర్యటించి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ను గిరిబాబు కలిశారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శెట్టి సత్యనారాయణ కుమారుడు కొండబాబు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొండబాబును గిరిబాబు పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కూటమి ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న సమస్యలును నాయకులు గిరిబాబుకు వివరించారు.గిరిబాబు మాట్లాడుతూ అన్నదాతలు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకానికి సుఖీభవ అనే పేరు మార్చి రైతన్నలకు ఇస్తామన్న 20 వేలు నగదు నేటికీ ఇవ్వలేదన్నారు. వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, సర్పంచ్ బోండి రాంబాబు, ఎంపీటీసీ ముప్పన ఏసుబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు, రేఖా శ్రీను తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి పుట్టినరోజు సందర్భంగా
# పాఠశాలకు జిరాక్స్ మిషన్ అందజేత



**బాల్కొండ నియోజకవర్గం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** సికింద్రాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మానవత్వాన్ని చాటే ఓ అభినందనీయ ఘటన చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన శ్రీ రత్నాకర్ తన కుమార్తె రిషిక పుట్టినరోజు సందర్భంగా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిరాక్స్ మిషన్‌ను విరాళంగా అందజేశారు. ఈ యంత్రం విద్యార్థుల నిత్యవిద్యా అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో చిన్నపాటి కార్యక్రమం నిర్వహించారు. హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "పిల్లల విద్యాభ్యాసంలో ఉపయుక్తమైన ఇలా ఏదైనా సదుపాయం అందించటం అభినందనీయం. ఇది ఇతరులకు స్ఫూర్తినిస్తుంది" అని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ స్వామి,రత్నాకర్ కుమార్తె రిషికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సాయి రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు రత్నాకర్ నిస్వార్థ దానానికి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి సహకారాలు అందడం చాలా అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.

## కోట శ్రీనివాసరావు మరణం సినిమా రంగానికి తీరని లోటు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** సినీ పరిశ్రమలో విలక్షణ సినీ నటుడు కోట శ్రీనివాసరావు (83) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూసిన సంగతి తెలిసిందే. కోట శ్రీనివాసరావుకు భీంగల్ కు చెందిన కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం కోట శ్రీనివాసరావు సంతాప సభను ఏర్పాటు చేశారు. ముందుగా కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... కోట శ్రీనివాసరావు మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ బహుముఖ ప్రజ్ఞకు తార్కానంగా ఉంటుంది. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కోట శ్రీనివాసరావు కృష్ణాజిల్లా కంకిపాడులో బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సీతారామాంజనేయులు కోట శ్రీనివాసరావు తండ్రి. సుప్రసిద్ధ వైద్యులు. 1999 నుండి 2004 వరకు భారతీయ జనతా పార్టీ నుండి విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా సేవలందించారు. 1978లో ప్రాణం ఖరీదు అనే తెలుగు సినిమాతో తన సినీ అరంగేట్రం చేశారు. కోట శ్రీనివాసరావు 750 కి పైగా చలనచిత్రాలలో నటించారు. ప్రతి నాయకుడు, క్యారెక్టర్ యాక్టర్, సహాయ నటుడు వంటి వివిధ విభాగాల్లో తొమ్మిది రాష్ట్ర నంది అవార్డులు అందుకున్నాడు. 2017లో భారతీయ సినిమాకు చేసిన కృషికి అత్యున్నత పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా అందుకున్నారని కంకణాల రాజేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ పరిధిలో పలు కార్యక్రమాల్లో సందర్శించిన మున్సిపల్ కమిషనర్





**బాల్కొండ నియోజకవర్గం జూలై 15 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ మున్సిపల్ పరిధిలో పదో వార్డులో గల ఎస్సీ బాలుర హాస్టల్లో కమిషనర్ గోపు గంగాధర్ మంగళవారం తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. మెను ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. కూరగాయలను పరిశీలించారు. మంచినీటి వాటర్ ప్లాంట్ ని పరిశీలించి రిపేర్ ఉన్నందున తన తొందరగా రిపేర్ పూర్తి చేయాలని వార్డెన్ కు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ చెప్పడం జరిగింది వర్షాకాలం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వంట గది వంట జేసే సామాగ్రి శుభ్రంగా కడిగి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని చెప్పారు వందరోజుల కార్యచరణలో భాగంగా ఈరోజు పట్టణంలో గల పబ్లిక్ టాయిలెట్స్ లను గౌరవ కమిషనర్ పరిశీలించారు. పబ్లిక్ టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు వాడండి టాయిలెట్ కొన్ని నెలలుగా వాడటమే లేదని దానికి తాళం వేసి ఉండడం వలన ప్రజలకు మహిళలకు ఇబ్బంది అవుతుందని లక్షలాది రూపాలు ప్రభుత్వం ఖర్చు పెట్టిన ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యంగా భీంగల్ మండల్ ఆఫీసులో ఉన్న టాయిలెట్ కొద్ది నెలలుగా మూతపడి ఉండడంతో మహిళలు ఇబ్బందికి గురవుతున్నారు ఈ విషయం పైన మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు మున్సిపల్ మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన పోలీసులు







**ఆలేరు జూలై 15 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలపై ఆలేరు పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు సిఐ కొండలరావు, ఎక్సైజ్ సీఐ దీపికలు మాట్లాడుతూ ఆలేరు రైల్వేస్టేషన్లో మాదకద్రవ్యాలపై సంయుక్తంగా ఆకస్మికతనికి నిర్వహించామని చెప్పారు. రైల్వే స్టేషన్లో ఆగిన ఈస్ట్ కోస్ట్, వరంగల్ ప్యాసింజర్ రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎలాంటి మతక ద్రవ్యాలు లభించలేదని చెప్పారు. ఇటీవల కాలంలో యువత మదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉన్నత చదువులపై దృష్టి సాధించాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు చేయడం ద్వారా రైల్వే స్టేషన్లలో మదకద్రవ్యాలు సరఫరా చేసేవారు భయంతో వెనక్కి తగ్గుతారనే దృఢ సంకల్పంతో ఈ తనిఖీలు చేశామని అన్నారు. పట్టణంలో ఎవరైనా నూతన వ్యక్తులు అనుమానంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. ఈ తనిఖీలలో ఎస్సైలు, ఇరు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమయ్య





**ఆలేరు జూలై 15 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సభలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని బీసీల హక్కుల కోసం మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ద్వారా కలిగే లాభాలను వివరించారు. అనంతరం తెలంగాణ భవన్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, బీసీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

# అంకాపూర్ "విత్తనం" జగద్విఖ్యాతం

-జొన్న, సజ్జ పంటలతో అద్భుతాలు సృష్టిస్తున్న రైతులు

-ధరలు వెచ్చించి కొంటున్న సంస్థలు, వ్యాపారులు

-భారీ ఎత్తున ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు

-రైతు బిడ్డలు ఒకరు ఎమ్మెల్యే, మరొకరు పసుపు బోర్డు చైర్మన్ తో రైతుల్లో ఆనందం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంత రైతులు విత్తనోత్పత్తిలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. విత్తనాలను ఉత్పత్తి చేస్తూ మంచి లాభాలను కళ్ల చూస్తున్నారు. ఆదర్శ వ్యవసాయ విధానాలు పాటిస్తూ, భూసారాన్ని కాపాడుకుంటూ మేలు రకం విత్తనాలు పండిస్తుండడంతో అవి ఇతర రాష్ట్రాలకే కాక విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. విత్తన పంటలతో ఆదాయానికి డోకా లేకపోవడంతో ఈ ప్రాంతంలోని పసుపు కు రైతులు వాటి సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడి రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తే అన్నదాతలు మరింత ప్రయోజనం పొందుతారు. వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో శాస్త్రవేత్తలు వాతావరణ పరిస్థితులు, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో డిమాండ్ కు అనుకూలమైన నూతన వంగడాలను తయారు చేసి అందిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొంటున్నారు.

### 45 ఏళ్ల క్రిందట బీజం పడింది..

నాలుగు దశాబ్దాల కిందట 1980లో ఒక ప్రముఖ విత్తన కంపెనీ రైతులకు పశుగ్రాసం, జొన్న విత్తనాన్ని పరిచయం చేసింది. తిరిగి తామే (బై బ్యాక్) ఒప్పందం చేసుకొని మూల విత్తనాలిచ్చి, పండించిన పంటను కంపెనీ కొనుగోలు చేసింది. వాటిని శుద్ధి చేసి ఇతర రాష్ట్రాల్లో విక్రయించేది. ప్రస్తుతం వివిధ కంపెనీలతో పాటు కొందరు రైతులు ఈ వ్యాపారం చేస్తున్నారు. ఇది లాభసాటిగా ఉండడంతో జిల్లా వ్యాప్తంగా సజ్జ విత్తనోత్పత్తి కూడా 45 ఏళ్ల క్రితమే ప్రారంభమైంది. మొదట్లో నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా మూల విత్తనాలు ఇచ్చేవారు. రైతులు పండించినవి కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ప్రముఖ కంపెనీలతో పాటు స్థానిక కంపెనీలు విత్తనోత్పత్తి చేయిస్తున్నాయి.

### నేల స్వభావం.. రైతన్న కృషి ఫలితం

ఇక్కడ ఎర్రచల్క, నల్లరేగడి భూములున్నాయి. తమ పొలాల్లో చెరువు మట్టి, సేంద్రియ ఎరువులు వేస్తూ సారావంతం చేసుకుంటారు. నీటి వసతి కల్పించుకొని మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తారు. పంటలకు చీడపీడలు ఆశించకుండా చూసుకుంటారు. వారి ఇష్టానికి అనువైన నేలలు, అనుకూలమైన వాతావరణం ఉండడంతో పంటలు బాగా పండుతాయి. విత్తనాలు మంచి పరిమాణంలో వస్తాయి. మేలు రకం గింజలు కావడంతో వివిధ రాష్ట్రాలు, విదేశాల్లో డిమాండ్ ఉంటుంది. కొన్ని ప్రముఖ కంపెనీలు ఇక్కడ పండించిన వరి విత్తనాలను హైదరాబాద్లో ప్రోసెసింగ్ చేయించి విత్తనం, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కు ఎగుమతి చేస్తున్నాయి. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ సీడ్ సర్టిఫికేషన్ సంస్థ కు పూర్తిస్థాయి ఐఏఎస్ అధికారులు ఉండాలి. విత్తన ఉత్పత్తి రీసెర్చ్ మొదలుకొని ఎగుమతి వరకు పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఐఏఎస్ ను నియమించాలి.కర్ణాటకలో కొన్ని ప్రాంతాల్లో సాగు చేసే కూరగాయల విత్తన ఉత్పత్తిపై ఆర్మూర్ ప్రాంత రైతులు దృష్టి సారించాలి, ఇక్కడి నేలలు అనుకూలమని ఇప్పటికే శాస్త్రవేత్తలు చెప్పారు. రైతులు ప్రయోగాత్మకంగా సాగు చేయాలి. అంకాపూర్ గ్రామానికి చెందిన రైతుబిడ్డ పైడి రాకేష్ రెడ్డి ఎమ్మెల్యే కావడం, దీనికి తగ్గట్టు జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటవ్వడం, పసుపు బోర్డు కు ఇదే గ్రామానికి చెందిన రైతుబిడ్డ పల్లె గంగారెడ్డి చైర్మన్ కావడంతో గ్రామస్తులు వీరి సహకారంతో వ్యవసాయంలో మరిన్ని అద్భుతాలు సాధించాలనే పట్టుదలతో ఉన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభరా లక్ష్మణ్ యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎన్నికల ముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లేషన్ పేరుతో పారి బహిరంగ సభ నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీని ఇచ్చింది ఇప్పుడు ఆ హామీని నిలబెట్టు కోడంపై హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాతెలంగాణ జన సమితి తరపున ముఖ్యమంత్రికి మహమ్మద్ షబ్బీర్ అలికి, కోదండరాం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా నేడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడింది. తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ నాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడవుల దిశ మొదలైందని మేం భావిస్తున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది అన్నారు. ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుందనీ అన్నారు. ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి కోరుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్, పట్టణ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చిన సోనియాశంకర్ ఫౌండేషన్ అభినందించిన కలెక్టర్..-








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి కోసం 60 మందికి కుట్టు మిషన్ల శిక్షణ మెచ్చిన సోనియా శంకర్ ఫౌండేషన్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ అభినందించారు. సోమవారం సాయంత్రం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సోనియా శంకర్ ఫౌండేషన్ వారు కలసి బేటీ బచావో బేటీ పడవో పథకము లో భాగంగా కుట్టు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ పొందిన 60 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాలు సాధికరత సాధించాలి అంటే ఆర్థికంగా వారు వారి కాళ్లపై నిలబడే విధంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని, స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఏ ప్రమీల, సోనియా శంకర ఫౌండేషన్ చైర్మన్ శంకర్ బొలెరావు, వైస్ చైర్మన్, శిక్షణ నిచ్చిన సోనియాశంకర్, జిల్లాలోని సిడిపిఓలు సూపర్వైజర్ జిల్లా మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య., ఇందిరమ్మ ఇల్లు., భూభారతి,. తాగు సాగునీరు . ఎరువులు విత్తనాలు , వ్యవసాయం., శిశు మహిళా సంక్షేమం, పరిశుభ్రత పచ్చదనం (వన మహోత్సవం) ఇతర అభివృద్ధి పనులపై అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో మంగళవారం రివ్యూ నిర్వహించిన ఇన్చార్జి మంత్రి డి.అనసూయ ( సీతక్క) , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్లతో కలిసి అధికారుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలో పలు అభివృద్ధి పనులపై అధికారులు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పలు సంబంధిత శాఖల్లో పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ప్రజా సమస్యలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మెరుగైన పనులతో పాటు రాజాలకు సహకరించాలని అన్నారు. అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధిపై దృశ్య సారించాలని అన్నారు. ఉమ్మడి జిల్లాల అభివృద్ధి ధ్యేయంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా బాధ్యతలకు ఎలాంటి భంగం కాకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , మదన్ మోహన్ రావు, లక్ష్మీ కాంతారావు. స్త్రీ%డ%శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, పంచాయత్ రాజ్ ఈ ఎన్ సి కనకరత్నం,జిల్లా కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి రాబోయే తరానికి మహావృక్షాలుగా అందించాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రాబోయే భావితరాలకు మహావృక్షాలుగా అందించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ స్కూల్(బాలికలు) రెసిడెన్షియల్లో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలతో కలిసి మొక్కలు నాటిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ , జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క లు మొక్కలు నాటారు పరిశుభ్రంగా ఉంచుకొని పచ్చదనం పరిశుభ్రతతో గ్రామాలు, పట్టణాలలో మొక్కలు నాటే వనమోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రజా ప్రతినిధులు తదితరులు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 15 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహిస్తున్న లిభారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్ ప్రోగ్రామ్ విజయవంతం చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో వాటి కరపత్రాలు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొంద రాజు ఆధ్వర్యంలో.విడుదల చేశారు. ఈ అలాయ్, బలాయ్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బహుజనులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాలు ఆవిష్కరణలో తీగల తిర్మల్య గౌడ్, అబ్రబోయిన స్వామి, , ఐరేని నర్సయ్య,, సీతారాం మధు ముదిరాజ్, నిమ్మ శంకర్, పాల్గొన్నారు. అలాయ్, బలాయ్ కార్యక్రమానికి ఆహ్వానించిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు గ్యార చంద్రం,బీబీ పేట్ మండల అధ్యక్షులు పరకాల రవి, బీబీపేట్ మండల ఉపాధ్యక్షులు రొడ్డ రాజు, పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి





**యాదగిరిగుట్ట జూలై 15 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని పలు కుటుంబాలను మంగళవారం నాడు మాజీ డిసిసిబి గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. సోమవారం రాత్రి అకాలమరణం చెందిన తుడుం శ్రీను, ఇటీవల మరణించిన జుట్టు రాములు గార్ల కుటుంబాలను ఆయన పరామర్శించి, హార్దిక సహాయం అందజేశారు, అనంతరం దర్శనం రమేష్ చెయ్యి ప్రమాదవశాత్తు మెషిన్ లో పడి గాయపడిన విషయం తెలిసిన ఆయన రమేష్ ను పరామర్శించి, హార్దిక సహాయం అందజేశారు, గుండ్లపల్లి శంకర్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడి గాయపడిన విషయం తెలుసుకున్న ఆయన శంకరును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మాస్‌లోకి జానీ మాస్టర్.. శ్రీలీలతో ఇలా.. మాస్

**మహారాజా రవితేజ, శ్రీలీల జంటగా వస్తున్న 'మాస్ జాతర' సినిమాలో ఓ మాస్ సాంగ్‌కు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు.**



ఇటీవల జానీ మాస్టర్ తన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పలు ఆరోపణలతో చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఆ కేసులో కొన్నాళ్ల పాటు విచారణ జరిగిన తర్వాత బెయిల్‌పై బయటకి వచ్చిన జానీ మాస్టర్‌కి మరోసారి సినిమాల్లో అవకాశాలివ్వరేమోనని అందరూ అనుకున్నారు. అయితే, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. జానీ మాస్టర్ మళ్లీ బిజీ అవుతూ బౌన్స్ బ్యాక్ అయ్యేలా కనిపిస్తున్నారు. జైలు నుంచి వచ్చిన కొద్దికాలానికే జానీ మాస్టర్ కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్‌తో మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఆ మధ్య ఆయన బెంగుళూరులో ఓ కన్నడ సినిమా సెట్స్‌లోకి వెళ్లినప్పుడు ఘనంగా వెల్కమ్ ఇవ్వడంతో ఎమోషనల్ అయ్యారు. ఇప్పుడు మరోసారి తెలుగులో తన మార్క్ డాన్స్ కంపోజిషన్‌తో జానీ మాస్టర్ హంగామా చేయడానికి సిద్ధమవుతున్నారు. అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ? మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల జంటగా వస్తున్న 'మాస్ జాతర' సినిమాలో ఓ మాస్ సాంగ్‌కు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఈ పాట షూటింగ్ పూర్తయిన తర్వాత జానీ మాస్టర్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు షేర్ చేస్తూ శ్రీలీలకు ప్రత్యేకంగా థ్యాంక్స్ చెప్పారు. "మీ ఎనర్జీ, ఎక్స్‌ప్రెషన్స్‌తో పాట హైలైట్ అవుతుంది. ఈ పాటను థియేటర్లో ఆడియన్స్ ఎంజాయ్ చేయడాన్ని ఎదురుచూస్తున్నా" అంటూ పొగడ్తలతో పాటు తాను ఎంత ఆనందంగా ఉన్నాడో తెలిపారు. తారక్- త్రివిక్రమ్ మూవీ.. క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన నాగవంశీ అలానే శ్రీలీల కూడా సెంటిమెంట్‌గా స్పందించి జానీ మాస్టర్‌కి థ్యాంక్స్ చెబుతూ ప్రత్యేకంగా ఫ్లవర్ బొకే పంపించారు. "థాంక్యూ మాస్టర్" అని ఉన్న బెలూన్‌తోపాటు అందమైన పూలతో డెకొరేట్ చేసిన ఆ గిఫ్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. జానీ మాస్టర్ దీనిని కూడా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఓ గుర్తుగా నిలుపుకున్నారు. ఈ పాటలోని స్టిల్స్ చూస్తే.. రవితేజ, శ్రీలీల కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించనుందని స్పష్టమవుతోంది. మాస్ వాతావరణంలో, రంగురంగుల సెటప్‌లో జరిపిన ఈ సాంగ్ నంబర్ పక్కా మాస్ ఆడియన్స్‌ని టార్గెట్ చేస్తూ రూపొందినట్టు కనిపిస్తోంది. 'ధమాకా' తర్వాత మరోసారి జానీ మాస్టర్ స్టెప్స్‌తో అందరినీ అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఇక జానీ మాస్టర్ ఈ సాంగ్ తో ఎలాంటి గుర్తింపుని అందుకుంటాడో చూడాలి.



## ఎన్టీఆర్, ఎంజీఆర్.. పవన్ కళ్యాణ్ పాత్రకు స్ఫూర్తి వారే: జ్యోతికృష్ణ

**పవన్ కళ్యాణ్ పాత్రను "పీపుల్స్ మ్యాన్" గా, ధర్మం కోసం పోరాడే యోధుడిగా చూపించాలనే ఆలోచనతో స్క్రిప్ట్ రాసినట్లు దర్శకుడు వివరించారు.**

పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరి హర వీర మల్లు సినిమా ఈ జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ సినిమాపై భారీ స్థాయి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్ర దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. పవన్ కళ్యాణ్ పాత్రను డిజైన్ చేసే సమయంలో ఆయనకు స్ఫూర్తి ప్రముఖ నేతలు, నటులు అయిన ఎన్టీఆర్, ఎంజీఆర్ నుంచే వచ్చిందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పాత్రను "పీపుల్స్ మ్యాన్" గా, ధర్మం కోసం పోరాడే యోధుడిగా చూపించాలనే ఆలోచనతో స్క్రిప్ట్ రాసినట్లు దర్శకుడు వివరించారు. ముఖ్యంగా ఎంజీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా సినిమాల్లో సందేశాత్మక పాత్రలతో ప్రజల హృదయాలను గెలుచుకున్నారని గుర్తు చేశారు. అదే తరహాలో పవన్ పాత్రను నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దామని అన్నారు. అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ? ఈ క్రమంలో ఆయన ప్రత్యేకంగా 'మాట వినాలి' అనే పాట గురించి మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పాటను రచించామని తెలిపారు. ఇది పాజిటివ్ ఎనర్జీ, ధర్మాన్ని పాటించే భావాలను ప్రేరేపించేదిగా ఉంటుందని, ప్రేక్షకుల మీద ఈ పాట తీవ్రంగా ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ఎన్టీఆర్ గారి నటనలోని ప్రత్యేకతను గుర్తు చేసిన జ్యోతి కృష్ణ "ఎన్టీఆర్ గారు రాముడిగా, కృష్ణుడిగా చేసిన పాత్రలు ఇప్పటికీ మర్చిపోలేనివి. ఆయన చేతిలో ఉన్న విల్లు, బాణం అంటే ధర్మాన్ని నిలబెట్టే శక్తికి ప్రతీక." అని అన్నారు. అదే తరహాలో పవన్ కళ్యాణ్ పాత్రలో కూడా విల్లు, బాణాలను ముఖ్యంగా చూపించామని, ఇది ఆయన శక్తిని, ధర్మాన్ని నిలబెట్టే స్ఫూర్తిని చూపిస్తుందని వెల్లడించారు. తారక్- త్రివిక్రమ్ మూవీ.. క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన నాగవంశీ ఇలాంటి ప్రతీ అంశం పవన్‌ను హీరోగా కాకుండా ఒక నాయకుడిగా ప్రజలు చూస్తున్న సందర్భంలో వచ్చిన ఆలోచనల ఆధారంగా ఉందని చెప్పారు. "ప్రతి సన్నివేశం ప్రత్యేకంగా ఉండేలా, ప్రేక్షకుడిలో ప్రభావం కలిగించేలా తీర్చిదిద్దాలనిపించింది. అందుకే ప్రతి సీన్‌ను ఒక స్పెషల్ మూమెంట్‌గా డిజైన్ చేశాం" అని దర్శకుడు జ్యోతికృష్ణ స్పష్టం చేశారు. హరిహర వీర మల్లులో పవన్ పాత్ర ఒక్క యోధుడిగా కాకుండా ప్రజలకు మార్గదర్శకుడిగా ఉంటుందని, సినిమా మొత్తంలో ధర్మం, శక్తి, నాయకత్వం అనే అంశాలపై దృష్టి పెట్టామని తెలిపారు. జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా, పవన్ అభిమానులకు ఒక ప్రేరణాత్మకమైన వినోదం అందించనుందని అన్నారు.

## అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ?



**మన టైమ్ వచ్చేవరకు ఎందులోనూ రాణించలేమని పెద్దలు ఊరికే అనరు. ఫిల్మ్ ఇండస్ట్రీలోని నటీనటులు కూడా అందుకు అతీతులు కాదు.**

మన టైమ్ వచ్చేవరకు ఎందులోనూ రాణించలేమని పెద్దలు ఊరికే అనరు. ఫిల్మ్ ఇండస్ట్రీలోని నటీనటులు కూడా అందుకు అతీతులు కాదు. ఇండస్ట్రీలో ఒక్క సక్సెస్ చాలు కెరీర్ ను మార్చేయడానికి. అలా ఒకే సక్సెస్ తో ఓవర్ నైట్ స్టార్లు అయిన వాళ్లెంతో మంది ఉండగా అందులో అసోం బ్యూటీ కయాదు లోహర్ కూడా ఒకరు. కయాదు తెలుగు ప్రేక్షకులకు అల్లూరి సినిమాతోనే పరిచయమయ్యారు. కానీ ఆ సినిమా ఫ్లాపవడంతో ఎవరూ ఆమెను పట్టించుకోలేదు. దీంతో కోలీవుడ్ లో సినిమాలు చేస్తున్న కయాదుకు ప్రదీప్ రంగనాథన్ తో చేసిన డ్రాగన్ సినిమా సక్సెస్ మంచి ఊరటనిచ్చింది. ఆ సినిమాలో అమ్మడిని చూసి అంతా ఫ్లాటైపోయారు. డ్రాగన్ సక్సెస్ తో అమ్మడుకి మళ్లీ టాలీవుడ్ నుంచి ఆఫర్లు వెళ్లాయి. ఆల్రెడీ విశ్వక్సేన్ ఫంకీ సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. తారక్- త్రివిక్రమ్ మూవీ.. క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన నాగవంశీ ఇప్పుడు కయాదుకు మరో బంపరాఫర్ వచ్చింది. అదే నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ సినిమా. వీరిద్దరి కాంబినేషన్ లో దసరా అనే సినిమా వచ్చి అది బ్లాక్ బస్టర్ గా నిలవడంతో ది ప్యారడైజ్ పై ముందు నుంచి అందరికీ భారీ అంచనాలున్నాయి. దానికి తోడు ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచేసింది. ఈ సినిమాలో నానికి జోడీగా కయాదు లోహారు ఎంపికైందని తెలుస్తోంది. అంతే కాదు, ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ పై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ది ప్యారడైజ్ లో హీరోయిన్ సెక్స్ వర్కర్ గా కనిపించనుందని తెలుస్తోంది. మామూలుగా ఎవరైనా అయితే వేశ్య పాత్ర అనగానే కాస్త ఆలోచిస్తారు కానీ కయాదు మాత్రం అవేమీ ఆలోచించకుండా ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. విజయ్ ను టార్గెట్ చేశారు.. కింగ్ డమ్ తో అందరి లెక్కలు తేలుస్తాడు వేశ్య పాత్ర అంటే మామూలుగానే గ్లామర్ షో చేయాల్సి ఉంటుంది దాంతో పాటూ బోల్డ్ సీన్స్ కూడా చేయాలి. అయినప్పటికీ కయాదు ఏ మాత్రం లెక్క చేయకుండా ది ప్యారడైజ్ ను ఓకే చేసిందంటే ఆ కథ అమ్మడిని ఎంతగా ఎగ్జైట్ చేసిందో అర్థమవుతుంది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ పాత్రపై మేకర్స్ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటనా వచ్చింది లేదు. ఒకవేళ హీరోయిన్ పాత్రపై వస్తున్న వార్తలు నిజమే అయి, కయాదు ఆ పాత్రలో ఆకట్టుకుంటే మాత్రం ఆమె కెరీర్ నెక్ట్స్ లెవెల్ కు వెళ్లడం ఖాయం. గతంలో వేదం సినిమాలో అనుష్క కూడా వేశ్య పాత్రలో కనిపించి ఆడియన్స్ ను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు కయాదు కూడా ఆమె దారిలోనే వెళ్లి అనుష్కలానే సక్సెస్ అవుతారేమో చూడాలి.

## విజయ్ ను టార్గెట్ చేశారు.. కింగ్ డమ్ తో అందరి లెక్కలు తేలుస్తాడు



**టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండకు ప్రస్తుతం సాలిడ్ హిట్ అవసరం. గీతా గోవిందం తర్వాత విజయ్ కు పెద్ద హిట్ పడలేదు.**

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండకు ప్రస్తుతం సాలిడ్ హిట్ అవసరం. గీతా గోవిందం తర్వాత విజయ్ కు పెద్ద హిట్ పడలేదు. ఆ తర్వాత తీసిన సినిమాలు డియర్ కామ్రేడ్, లైగర్, ఖుషి, ఫ్యామిలీ స్టార్ ఆశించిన స్థాయిలో విజయం దక్కించుకోలేదు. ఆ క్రమంలోనే తన నటనకు బాగా ట్రోల్ అయ్యాడు కూడా. ఇక ప్రస్తుతం విజయ్ ఆశలన్నీ కింగ్ డమ్ సినిమాపైనే ఉన్నాయి. గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ సినిమా ఈనెన 31న రిలీజ్ కానుంది. ఈ సినిమాపై విజయ్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. కింగ్ డమ్ తన కెరీర్లో టర్నింగ్ పాయింట్ అవుతుందని నిర్మాత నాగవంశీ కుడా అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే రీసెంట్గా ఓ సందర్భంలో మాట్లాడిన ఆయన, చాలా మంది విజయ్ ను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు. అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ? విజయ్ దేవరకొండను ప్రజలు ఎందుకు టార్గెట్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కొన్ని ఫ్లాప్ ల కారణంగా విజయ్ కెరీర్ అనుకున్నట్లు సాగడం లేదు. ఇటీవల రెట్రో ప్రీ- రిలీజ్ ఈవెంట్ లో విజయ్ చేసిన చిన్న స్టేట్ మెంట్ ను తప్పుగా అర్థం చేసుకున్నారు. దీంతో అతను టార్గెట్ అయ్యాడు. అయితే కెరీర్ ప్రారంభంలో విజయ్ కాస్త దూకుడుగానే మాట్లాడేవాడు. కానీ, ఇప్పుడు పూర్తిగా మారిపోయాడు. ఆలోచించి ఆచితూచి మాట్లాడుతున్నాడు. కాంట్రవర్సీలకు దూరంగానే ఉంటున్నాడు. వాస్తవానికి ప్రజలు అతడిని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. వ్యక్తిగతంగా మాట్లాడితే తెలుస్తుంది విజయ్ అంటే ఏంటో. స్టేజ్ పై అగ్రెసివ్ గా మాట్లాడే విజయ్ ఆఫ్ ది కెమెరా కూల్ గా ఉండడం చూస్తే ఆశ్చర్యపోతారు. తారక్- త్రివిక్రమ్ మూవీ.. క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన నాగవంశీ అసలు స్టేజ్ పై మాట్లాడే విజయ్, ఈ విజయ్ ఒక్కరేనా అనిపిస్తుంది. తనపై ప్రేక్షకులు కొంత్తైనా కరుణతో ఉండడం లేదు. అయితే కింగ్ డమ్ ఈ అడ్డంకులన్నింటినీ దాటుకుని సూపర్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నా. అని ప్రొడ్యూసర్ నాగవంశీ అన్నారు. కాగా, ఈ సినిమా యాక్షన్ డ్రామా ఎంటర్టైన్మెంట్ జానర్గా తెరకెక్కింది. ఇందులో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. అయితే కెరీర్ తొలి నాళ్లలో విజయ్ పెళ్లిచూపులు, అర్జున్ రెడ్డి, గీతా గోవిందం వంటి సినిమాలతో సూపర్ హిట్ విజయాలు దక్కించుకున్నాడు. దీంతో టాలీవుడ్ లో తొందరగానే స్టార్ హీరోల లిస్ట్ లో చేరిపోతాడని అనుకున్నారంతా. కానీ, గీతాగోవిందం తర్వాత విజయ్ కు సరైన హిట్ రాలేదు. ట్యాక్సీవాలా కొంతవరకూ ఆడినా, డియర్ కామ్రేడ్, లైగర్ పూర్తిగా నిరాశపర్చాయి.

## ఆ సీన్‌కు స్క్రీన్ చిరిగిపోద్దట!

**తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను సితార నాగవంశీ రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయన గతంలో ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమాను కూడా తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయడం విశేషం.**




ఇండియన్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాల్లో యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న భారీ ప్రాజెక్ట్ వార్ 2. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఇద్దరూ కలిసి స్క్రీన్‌పై సందడి చేయబోతున్న ఈ మల్టీ స్టారర్ కు మొదట్లో హైప్ బాగానే ఉన్నా టీజర్ తరువాత అంచనాలను అందుకోలేకపోవడం కొంత మైనస్ అయ్యింది. ఇప్పటికే షూటింగ్ పూర్తవగా.. ప్రమోషన్స్ లో జోరు పెంచలేదు. ఇక ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది. అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ? తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను సితార నాగవంశీ రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయన గతంలో ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమాను కూడా తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయడం విశేషం. ఇప్పుడు వార్ 2 కోసం కూడా భారీ రేటుకు రైట్స్ దక్కించుకున్నారు. దీంతో ఆయన నుంచి ఈ సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు వస్తున్నాయి. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్ గురించి ఓ మాస్ కామెంట్ చేశారు. ఆ సీన్ బాగా వచ్చింది. స్క్రీన్ చిరిగిపోతుంది.. అంటూ ఎన్టీఆర్ ఎంట్రీ గురించి గట్టిగానే క్రేజ్ పెంచారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పటికే ఆ సీన్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే, ఈ సినిమా రైట్స్ ఎందుకు దక్కించుకున్నారన్న ప్రశ్నకు నాగవంశీ సమాధానం ఇస్తూ.. తారక్- త్రివిక్రమ్ మూవీ.. క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన నాగవంశీ ఇద్దరు ఇండియన్ స్టార్లు ఎన్టీఆర్, హృతిక్.. ఒకే సినిమాకోసం కలిసి వస్తున్నారు. వాళ్లిద్దరూ స్క్రీన్‌పై తలపడతారనేది ఒక్కటే నాకు బేస్. సినిమా చూసి కాదు.. ఆ ఫేసాఫ్ కోసం మాత్రమే ఈ సినిమా తెచ్చుకున్నాను. అది ఎలా ఉంటుందో చూడాలని చాలా ఆసక్తిగా ఉన్నాను.. అన్నారు. ఈ సినిమాకు 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. టెక్నికల్‌గా హాలీవుడ్ స్థాయిలో రూపొందిన ఈ సినిమా.. దేశవ్యాప్తంగా భారీ ప్రమోషన్‌లతో విడుదల కానుందని మేకర్స్ చెబుతున్నారు. ముఖ్యంగా తెలుగు మార్కెట్‌లో ఈ సినిమాపై భారీ ఆసక్తి ఉంది. హిందీ డబ్ సినిమాల్లో ఇటీవలి కాలంలో ఇంత భారీ రేటుకు అమ్ముడైన సినిమా ఇదే కావడం విశేషం. వార్ 2 సినిమాతో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ల తలాపడే సీన్ కచ్చితంగా పాన్ ఇండియా రేంజ్ లో హైప్ తెచ్చిపెట్టేలా ఉంటుందని నాగవంశీ ఓ హింట్ అయితే ఇచ్చారు. ఇక ఆ మాస్ ఇంట్రో, ఫేస్ ఆఫ్ ఎలా ఉండబోతున్నాయో తెలియాలంటే ఆగస్టు 14వరకూ వెయిట్ చేయాల్సిందే.



## రాజాసాబ్ ఎంట్రీ కోసం అదిరిపోయే ప్లాన్!

**ఇక తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది.**

ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమాపై మొదట్లో అంతగా అంచనాలు లేకపోయినా, ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇటీవల వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్‌లు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రభాస్ నయా లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మాస్, కామెడీ, హారర్ కలయికలో దర్శకుడు మారుతి తీస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పై ఇప్పుడు భారీ బజ్ ఏర్పడింది. ఇప్పటికే ప్రభాస్ కెరీర్‌లో వరుసగా భారీ పాన్ ఇండియా సినిమాలు ఉండగా, వీటన్నిటికీ భిన్నంగా 'ది రాజాసాబ్' డిఫరెంట్ హారర్ సినిమా కావడం విశేషం. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా కనిపించనున్నారు. థమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ? ఇక తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్‌పై ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశం సినిమాకు ముఖ్యమైన భాగమని సమాచారం. త్వరలోనే ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్ కోసం ప్రత్యేకంగా ఒక పాటను కూడా షూట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటకు థమన్ ఓ అదిరిపోయే ట్యూన్ ఇచ్చాడట. అయితే, ఈ ఇంట్రడక్షన్ పాటలో ఓ హీరోయిన్ కూడా కనిపించనుందని టాక్. అంతా ఊహిస్తున్నట్లుగా కరీనా కపూర్, అలియా భట్‌లు మాత్రం ఈ పాటలో లేరట. మరి ఆ హీరోయిన్ ఎవరు? అనేది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంచారు. ఈ సీక్రెట్ బయటపడ్డాక సినిమాపై మరింత హైప్ ఏర్పడే అవకాశం ఉంది. తారక్- త్రివిక్రమ్ మూవీ.. క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన నాగవంశీ దర్శకుడు మారుతి ప్రస్తుతం పూర్తిగా సినిమా మీదే ఫోకస్ పెట్టి, త్వరగా షూటింగ్ పూర్తి చేసి డిసెంబర్ 5న రిలీజ్ చేయాలని చూస్తున్నాడు. ఆల్రెడీ వాయిదాలు వచ్చిన నేపథ్యంలో ఈసారి జాప్యం లేకుండా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. విజువల్స్, కామెడీ, సాంగ్స్‌తో కలిపి ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, 'ది రాజాసాబ్' మొదటి సమయంలో అంచనాలు తక్కువగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీగా మారిపోయింది. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్, కొత్త పాట వివరాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఒకవేళ ఈ సినిమా హిట్ అయితే.. సీక్వెల్ కూడా లైన్ లోకి వస్తుందని ముందే ఓ హింట్ అయితే ఇచ్చారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559